# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

ములుగు | సంపుటి : 04 | సంచిక : 103 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 21 సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల ‹ 5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.


## రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు

**ఈ నేపథ్యంలో ప్రజలకు మాజీ సీఎం కేసీఆర్ కీలక సందేశం**




హైదరాబాద్, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజలకు మాజీ సీఎం కేసీఆర్ కీలక సందేశం ఇచ్చారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం నుండి ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ, పల్లెలు పట్టణాల్లో మహిళలు పిల్లా పాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొంటుందని పేర్కొన్నారు. కష్టాలనుంచి రక్షించి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రకృతి మాత బతుకమ్మను ప్రార్థించినట్లు తెలిపారు. మహిళలంతా సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## సైబర్ మోసాలపై అంతర్రాష్ట్ర ఆపరేషన్

**14 రాష్ట్రాల్లో ప్రత్యేక ఆపరేషన్**

**61 మందిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు**




తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): సైబర్ మోసాలపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల అంతర్రాష్ట్ర ఆపరేషన్ నిర్వహించారు. దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి 61 మందిని అరెస్ట్ చేశారు. ఒక్క ఆగస్టులోనే 338 ఫిర్యాదులు - వాటిలో 233 కేసులు

మిగతా 2 లో




# అమెరికా వెళ్లేవారికి ట్రంప్ భారీ షాక్!

## H1B వీసా ఫీజు ఏకంగా లక్ష డాలర్లకు పెంపు

- H1B వీసా ఫీజు పెంపుపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు
- విదేశాలపై ఆధారపడటమే మనకు ప్రధాన శత్రువు
- అమెరికా కలలకు భారీ ఎదురుదెబ్బ
- ట్రంప్ వీసా ఫీజు పెంపు నేపథ్యంలో కీలక వ్యాఖ్యలు



అమెరికాకు వెళ్లాలనుకునేవారికి ట్రంప్ కోలుకోలేని షాకిచ్చారు. H1B వీసాల అప్లికేషన్ ఫీజును 2805 డాలర్ల నుంచి ఏకంగా లక్షడాలర్లకు పెంచుతూ చేసిన ప్రకటన యావత్ ప్రపంచాన్ని షాక్ కు గురిచేసింది. ఇక అమెరికా వెళ్లాలనుకున్న తమ కల చెదిరిపోయినట్లేనని భారతీయులు సోషల్ మీడియాల్లో పోస్టులు పెడుతుండగా అవి వైరల్ అవుతున్నాయి.

02



## హైకోర్టు సీజేతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

**వసతులు, సిబ్బంది నియామకం అంశాలపై చర్చ**

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో న్యాయ వ్యవస్థకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై హైకోర్టు సీజే అపరేశ్ కుమార్ సింగ్‌తో నగరంలోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2 లో



## పెండింగ్ భూసేకరణ అంశాలపై జిల్లాల వారీగా సమీక్ష

**జాతీయ రహదారుల భూసేకరణ వేగవంతం చేయాలి**

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనుల కోసం అవసరమైన భూసేకరణ

మిగతా 2 లో

## వాహనకొనుగోళ్లపై సెస్ భారం..!

**ఎక్స్ వేదికగా కేటీఆర్ సంచలన ట్వీట్**



హైదరాబాద్, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో కొత్త వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం పిడుగు లాంటి వార్త చెప్పబోతోంది. లైఫ్ ట్యాక్స్, ఇన్సూరెన్స్ పాలసీ

మిగతా 2 లో

## ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపు.. ముప్పు

**కృష్ణా జలాలపై కర్ణాటక కుట్రలు**

**రేవంత్ ప్రభుత్వం మౌనం ఎందుకు?**

**రేవంత్ ప్రభుత్వంపై కవిత సంచలన ఆరోపణలు**



హైదరాబాద్, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచేందుకు కుట్రలు చేస్తోందని ఎమ్మెల్సీ కవిత సంచలన ఆరోపణలు చేశారు. శనివారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ కృష్ణా జలాల విషయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆల్మట్టి ఎత్తు పెంచకుండా నాటి ప్రభుత్వాలు సుప్రీ కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారని గుర్తు చేశారు. కానీ, ప్రస్తుతం ఆ స్టేను ఉల్లంఘిస్తూ ఆల్మట్టి ప్రాజెక్టు

మిగతా 2 లో



## ఓరుగల్లు గడ్డపై నేటి నుంచి బతుకమ్మ సంబురాలు షురూ

- వెయ్యి స్తంభాల గుడిలో బతుకమ్మ వేడుకల ఆరంభం
- రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా బతుకమ్మ వేడుకలు
- సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని ఏర్పాట్లు: మంత్రి సురేఖ
- చిన్న బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు తెలిపిన మంత్రి
- చారిత్రక ప్రదేశాల్లో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహణ




02

## బాలికా సంఘాలను ఏర్పాటు చేస్తాం

- బతుకమ్మ వేడుకల్లో సీతక్క కీలక వ్యాఖ్యలు
- విద్యార్థినులకు సీతక్క స్ఫూర్తి సందేశం
- అట్రాక్షన్ కోసం తప్పుడు మార్గాల్లో వెళ్లొద్దు



02




## రూ. లక్షకు అమ్ముడైన ఓజీ మొదటి టికెట్

- ప్రీమియర్ టికెట్ వేలంలో ఫ్యాన్స్ రికార్డు
- ఓవర్సీస్‌లో మొదలైన ట్రెండ్
- విదేశాల్లో టికెట్ వేలం ముగియగా, తెలుగు రాష్ట్రాల్లో వేలం మొదలు

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): పవన్ కల్యాణ్ నటించిన ఓజీ సినిమా ఇంకో ఐదు రోజుల్లో విడుదల

మిగతా 2 లో



## ఎంగిలి పూల బతుకమ్మ వేడుకల్లో కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): మాజీ సీఎం కేసీఆర్ స్వగ్రామం చింతమడక గ్రామంలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకల్లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

మిగతా 2 లో

## సీఎం రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి ఫోబియా

**సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు**



హైదరాబాద్, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ దానికి కిషన్ రెడ్డే కారణమని రేవంత్ రెడ్డి అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి ఫోబియా పట్టుకుంది. పాలన చేతగాక చేతులు ఎత్తేసి

మిగతా 2 లో

## అలయ్ బలయ్‌కి రావాలి

**నాగార్జునను ఆహ్వానించిన బండారు దత్తాత్రేయ**

**అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఇరువురు భేటీ**

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): సినీ నటుడు అక్కినేని నాగార్జునను హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కలిశారు. శనివారం

మిగతా 2 లో



# అమెరికా వెళ్లేవారికి ట్రంప్ భారీ షాక్!

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): అమెరికాకు వెళ్లాలనుకునేవారికి ట్రంప్ కోలుకోలేని షాకిచ్చారు. %ఎ1బీ% వీసాల అప్లికేషన్ ఫీజును 2805 డాలర్ల నుంచి ఏకంగా లక్షడాలర్లకు పెంచుతూ చేసిన ప్రకటన యావత్ ప్రపంచాన్ని షాక్ కు గురిచేసింది. ఇక అమెరికా వెళ్లాలనుకున్న తమ కల చెదిరిపోయినట్లేనని భారతీయులు సోషల్ మీడియాల్లో పోస్టులు పెడుతుండగా అవి వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ పర్యటనలో చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి. మనం అభివృద్ధి చెందాలని విదేశాలపై ఆధారపడటమే అది మన పాలిట శత్రువుగా మారుతుందన్నారు. భారత్ కు ప్రధాన శత్రులు ఎవరూ లేరని, అలా ఆధారపడటమే




ప్రధాన శత్రువన్నారు. ఈ శత్రువును మనం విశ్వబంధు స్ఫూర్తితో ముందుకు సాగుతూనే ఓడించాలని తెలిపారు. మనం ఎక్కువగా విదేశాలపై ఆధారపడితే దేశ అభివృద్ధి దెబ్బతింటుందన్నారు. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుందని హితవు పలికారు. ఎంతకాలం ఇలా విదేశాలపై ఆధారపడి బ్రతుకుతాం. మన మేధో శక్తితో సంపదను సృష్టిస్తే విదేశాలే మన దగ్గరకు వస్తాయని చెప్పుకొచ్చారు. ఉద్యోగాలు, ఉన్నత చదువుల కోసం అక్కడికి పరుగులు పెడుతూ భావితరాలను కూడా పణంగా పెట్టలేమన్నారు.

# సైబర్ మోసాలపై "అంతర్రాష్ట్ర" ఆపరేషన్

మొదటి పేజీ తరువాయి

నమోదయ్యాయి. ట్రేడింగ్ స్కాంలు, ఇన్వెస్ట్‌మెంట్, లోన్ ఫ్రాడ్స్, ఇన్సూరెన్స్, సోషల్ మీడియా, డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. తమిళనాడు (20), గుజరాత్ (18), కర్ణాటక (16), మహారాష్ట్ర (13), ఢిల్లీ (13), ఆంధ్రప్రదేశ్ (7) మందిని అరెస్ట్ చేశారు. హైదరాబాదులో 34 ఏళ్ల మహిళకు %చీూజు a జశీఱఅ ూూణజఠ% పేరుతో 1.05 కోట్ల మోసానికి పాల్పడ్డారు. %ఖీవఎజుఇ% స్కామ్ లో – చైనా జాతీయుడు చెన్ చెన్ ప్రధాన నిందితుడిగా గుర్తించారు. 73 ఏళ్ల వృద్ధుడికి ఫేక్ ట్రేడింగ్ యాప్ ద్వారా 22.5 లక్షల మోసం చేశారు. బంజారాహిల్స్ వ్యక్తికి ఫేక్ షేర్ మార్కెట్ వాట్సాప్ గ్రూప్ తో మోసానికి పాల్పడ్డారు. నిందితులు టెలిగ్రామ్ గ్రూపులు, క్రిప్టో ద్వారా డబ్బు తరలిస్తున్నట్లు తెలిపారు. సోషల్ మీడియా, వాట్సాప్, టెలిగ్రామ్ లో వచ్చే నకిలీ ఇన్వెస్ట్‌మెంట్ అవకాశాలను నమ్మవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో వచ్చే బెదిరింపులకు బలి కావద్దని సూచిస్తున్నారు.

# హైకోర్టు సీజేతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

మొదటి పేజీ తరువాయి

భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, లా సెక్రటరీ పాపిరెడ్డి, జస్టిస్ పి.సామ్‌కోశి, జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కొత్త జిల్లాల్లో అవసరమైన చోట కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు సిబ్బంది నియామకం చేపట్టాలని సీజే అపరేశ్ కుమార్ సింగ్ ప్రభుత్వానికి సూచించారు. ఇందుకు సంబంధించి పలు ప్రతిపాదనలను ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రాధాన్యత వారీగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు కొత్త జిల్లాలలో కోర్టులకు మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపిన సీఎం రేవంత్, సీజే అపరేశ్ కుమార్ సింగ్‌కు తెలిపారు.

# పెండింగ్ భూసేకరణ అంశాలపై జిల్లాల వారీగా సమీక్ష

మొదటి పేజీ తరువాయి

ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో భూసేకరణ అంశంపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారి పనులకు అవసరమైన భూసేకరణకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అంశాలను ఆయా జిల్లాల వారీగా చర్చించారు. భూములు కోల్పోయిన వారికి అందించాల్సిన పరిహారం, ఇప్పటికే పూర్తయిన పరిహారం చెల్లింపులు, మార్కెట్ రేటు, భూమి అప్పగించడంలో జాప్యం జరుగుతున్న చోట అందుకు గల కారణాలు తదితర విషయాల గురించి సీ.ఎస్ కలెక్టర్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారుల నిర్మాణాలు, విస్తరణ పనులపై రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో, భూసేకరణ అంశాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సీ.ఎస్ సూచించారు. ఇప్పటికే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని, అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి భూసేకరణకు సహకరించేలా చూడాలని అన్నారు. భూసేకరణ విషయంలో నెలకొని ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, జాతీయ రహదారి సంస్థకు భూములు స్వాధీనం చేయాలని ఆదేశించారు. భూసేకరణ కోసం అవసరమైన నిధులు సిద్ధంగా ఉన్నాయని, పనులు చేపట్టేందుకు కాంట్రాక్ట్ ఏజెన్సీలు కూడా సమాయత్తం అయి ఉన్నందున భూసేకరణను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా చొరవ చూపాలని సూచించారు.

# ఎంగిలి పూల బతుకమ్మ వేడుకల్లో కల్వకుంట్ల కవిత

మొదటి పేజీ తరువాయి

పాల్గొననున్నారు. ఈరోజు మధ్యాహ్నం 1 గంటలకు శివాలయం, రామాలయాలు సందర్శించి దర్శనం చేసుకుంటారు. 2 గంటలకు మాజీ సర్పంచ్ పెద్దెల్లిగారి బిక్షపతి నివాసంలో ఎంగిలి పూల బతుకమ్మ పేర్చే కార్యక్రమం, 3 గంటలకు బతుకమ్మ సంబరాల్లో పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు పెద్ద చెరువులో బతుకమ్మ నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు. 6:30 నిమిషాలకు హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అవుతారని తెలంగాణ జాగృతి ప్రతినిధులు తెలిపారు.

# వాహనకొనుగోళ్లపై "సెస్" భారం..!




మొదటి పేజీ తరువాయి

ప్రీమియంతో పాటు కొత్తగా వాహనాలపై రోడ్డు భద్రతా సెస్ విధించాలని రవాణా శాఖ నిర్ణయించింది. అదేవిధంగా ఆ ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి వర్గం కూడా ఆమోదం తెలిపింది. ఇక నుంచి వాహన రకాన్ని బట్టి కనిష్టంగా రూ.2వేల నుంచి గరిష్టంగా రూ.10 వేలు సెస్ విధించను న్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా సంచలన ట్వీట్ చేశారు. రాష్ట్రంలో పెరుగుతోన్న రోడ్డు ప్రమాదాల నివారణకు రహదారి భద్రతా చర్యలు తీసుకోవాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. కానీ, ఆ ఆదేశాలు అమలు చేయాల్సింది పోయి వాహన కొనుగోలు దారులపై భారం మోపడం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనమని అన్నారు. రాష్ట్ర బడ్జెట్ నుంచి రోడ్డు సేఫ్టీకి నిధులు కేటాయించి భద్రతా ప్రమాణా లను పెంచకుండా ఇలా అమాయక ప్రజలపై భారం మోపడం హేయమని ధ్వజమెత్తారు. హైడ్రా వంటి దిక్కుమాలిన విధానాలతో ప్రభుత్వ ఆదాయాలకు గండికొట్టి, ఇప్పుడు ఆ లోటును పూడ్చలేక సామాన్య ప్రజలపై విరుచుకుపడటం దుర్మార్గమని ఫైర్ అయ్యారు. రహదారి భద్రతా సెస్ పేరిట ఒక్కో కొత్త వాహనం కొనుగోలుపై ఏకంగా రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు అదనపు భారం వేయడం పేద, మధ్యతరగతికి చెందిన ప్రజానీ కాన్ని దగా చేయడమేనని అన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇవ్వాల్సిన గ్యారెంటీలను గాలికొదిలి, చివరికి ప్రజల నుంచే ముక్కు పిండి రూ.270 కోట్లు వసూలు చేసే కుట్ర చేస్తే కాంగ్రెస్ సర్కారును ప్రజలు క్షమించరని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైసా పైసా కూడబెట్టుకుని, అప్పు చేసి మరీ వాహనం కొనుగోలు చేసే వారి జేబులు కొట్టే ఇలాంటి పన్నాగాలకు కాంగ్రెస్ సర్కారు ఇకనైనా స్వస్తి పలకాలి అని అన్నారు.

# రూ. లక్షకు అమ్ముడైన 'ఓజీ' మొదటి టికెట్

మొదటి పేజీ తరువాయి




ఉన్న నేపథ్యంలో సెలబ్రేషన్స్ ఓ స్థాయిలో ఉండేలా ఫ్యాన్స్ ప్లాన్ చేసుకుంటున్నారు. అయితే ప్రీమియర్ షో మొదటి టికెట్ వేలం పేరుతో ఈ మధ్య ఫ్యాన్స్ కొత్త ట్రెండ్ స్టార్ట్ చేశారు. ఇప్పటికే ఓవర్సీస్‌లో బుక్సింగ్స్ ఓపెన్ చేయగా, అక్కడ టికెట్స్ వేలం ముగిసింది. ఒక్కో దేశంలో, ఒక్కో టికెట్‌ను లక్షల్లో పెట్టి కొన్నారు. తాజాగా తెలుగు రాష్ట్రాల్లోనూ బుకింగ్స్ ఓపెన్ చేయడంతో ఇక్కడా వేలం మొదలెట్టారు. తాజాగా నిర్వహించిన ఓ వేలంలో ప్రీమియర్ షో మొదటి టికెట్‌ను అక్షరాలా రూ.లక్ష పెట్టి కొన్నారు. అంతేకాదు. అక్కడిక్కడే లక్ష రూపాయల చెక్కు కూడా రాసిచ్చారు. ప్రస్తుతం ఈ చెక్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇదిలా ఉంటే తెలంగాణ, ఏపీ రెండు రాష్ట్రాల్లోనూ ఓజీ టికెట్ ధరలు పెంచారు. స్పెషల్ ప్రీమియర్ షోకు అనుమతి ఇచ్చారు. సెప్టెంబర్ 24 రాత్రి 9 గంటలకు స్పెషల్ ప్రీమియర్ ఉండనున్నాయి. 10 రోజుల పాటు టికెట్ రేట్లు పెంచుకునే అవకాశం ఇచ్చారు. సింగిల్ స్క్రీన్ రూ.100, మల్టీప్లెక్స్ రూ.150గా ఫైనల్ చేశారు.

# ఓరుగల్లు గడ్డపై నేటి నుంచి బతుకమ్మ సంబురాలు షురూ

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ. ఓరుగల్లు గడ్డ మీద నేటి నుంచి బతుకమ్మ సంబురాలు షురూ కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న బతుకమ్మ వేడుకలు వరంగల్ పట్టణంలోని వెయ్యి స్తంభాల గుడిలో ప్రారంభం అవనున్నాయి. అయితే, ఆరంభ వేడుకల్లో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ శనివారం ఒక ప్రకటన విడుదల చేసి రాష్ట్ర మహిళలకు చిన్న బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఈ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. సకల జనులు, సబ్బండ వర్ణాలు కలిసి ఐక్యత స్ఫూర్తిని చాటేలా రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు రూపొందిందన్నారు. చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రాంతాల్లో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నహాలు చేసిందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఇదే విషయమై ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో సన్నాహాక సమావేశం ఏర్పాటు చేసి, అన్ని ఏర్పాటు చేసినట్టు వివరించారు. ప్రకృతితో మమేకమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతుకమ్మ పండుగ విశ్వవ్యాప్తంగా చాటుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# బాలికా సంఘాలను ఏర్పాటు చేస్తాం: మంత్రి సీతక్క

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): త్వరలో 15 ఏళ్లు పూర్తి చేసుకున్న అమ్మాయిల కోసం బాలికా సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినుల బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మనందరికీ స్ఫూర్తి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని, ఆమె పేరుపై నెలకొల్పిన ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులంతా స్ఫూర్తితో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. తెలంగాణకు పెద్ద పండుగ బతుకమ్మ అని, మహిళల సామూహిక జీవన విధానానికి ఈ పండుగ నిదర్శనం అని చెప్పారు. చెరువులే తెలంగాణకు జీవనాధారం అని, అందుకే బతుకు నిచ్చిన చెరువులకు పూజలు చేసుకోవడమే బతుకమ్మ పండుగ అని వివరించారు. మనం ఎంత ఎత్తుకు ఎదిగినా బతుకమ్మ చరిత్రను మర్చిపోవద్దని సూచించారు. తాత్కాలిక వైఫల్యాలతో విద్యార్థులు వెనకడుగు వేయవద్దని, అట్రాక్షన్ కోసం తప్పుడు మార్గాల్లో వెళ్లొద్దని సూచించారు. అమ్మాయిలకు విద్య అనేది ఎంతో ముఖ్యమని తెలిపారు. నక్సలైట్ ఉద్యమంలో పనిచేసి ఒక నిందితురాలిగా కోర్టులో జడ్జిల ముందు నిలబడే దాన్ని కానీ ఆ తర్వాత నేనే అడ్వకేట్ నైనా కేసును నేనే వాదించుకున్నా ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చి మంత్రిగా సేవ చేస్తున్నట్లు గుర్తుచేశారు. బతుకమ్మ స్ఫూర్తితో పదిమందికి ఆదర్శంగా అమ్మాయిలు విజయాలు అందుకోవాలన్నారు. మీ కాలేజీకి కావాల్సిన అదనపు తరగతి గదులను నిర్మించే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. సీఎం దృష్టికి తీసుకెళ్లి క్లాస్ రూములు కట్టించి ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

# అలయ్ బలయ్‌కి రావాలి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో కలిసి 'అలయ్ – బలయ్'కి రావాలని ఆహ్వానించారు. దత్తాత్రేయతో పాటు ఆయన కూతురు విజయలక్ష్మి కూడా వెంట ఉన్నారు. కాగా, తెలంగాణలో బంధు మిత్రులను కలుసుకునేందుకు ఏర్పాటు చేసే కార్యక్రమం అలయ్ బలయ. ముఖ్యంగా దసరా సందర్భంగా నిర్వహిస్తారు పండుగనాడు సాధారణంగా అందరూ ఇంట్లో ఉంటారు. తర్వాత రోజు బంధుమిత్రులను కలుసుకున్న సందర్భంగా పరస్పర ఆత్మీయాభిమానాలు చాటుకుంటూ కౌగిలించుకోవడం ద్వారా అలయ్ బలయ్ చెప్పుకుంటారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని అద్దం పట్టేలా ఈ ఉత్సవం జరుగుతుంది. భవిష్యత్ తరాల వరకూ ఈ విషయం తెలియాలని తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక పేరుతో 2009న 'అలయ్ – బలయ్' పేరుతో బండారు దత్తాత్రేయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. నాటి నుంచి అది కొనసాగుతూ వస్తోంది.

# సీఎం రేవంత్ రెడ్డికి కిషన్‌రెడ్డి ఫోబియా

మొదటి పేజీ తరువాయి



కిషన్‌రెడ్డిపై నిందలు వేస్తున్నారు. బ్యూరోక్రాట్ల నియామకంలో రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తి ఫెయిల్ అయింది. ఉద్యోగులకు జీతాలు ఇచ్చేందుకు ప్రభుత్వం వద్ద నిధులు లేవు. బీజేపీ డిమాండ్‌తో కాళేశ్వరం విచారణను సీబీఐకి ఇచ్చారు. ఇక విచారణ ఎప్పుడు మొదలు పెట్టాలనేది సీబీఐ ఇష్టం. సీబీఐ విచారణ అంశంలో బీజేపీ, మోడీకి సంబంధం ఉండదు అని రాంచందర్ రావు స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టొద్దని కాంగ్రెస్ భావిస్తోందని రాంచందర్ రావు విమర్శించారు. అందుకే కావాలని ఆలస్యం చేస్తున్నారని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు పెట్టకుంటే కేంద్రం నుంచి వచ్చే నిధులు రావని చెప్పారు. మావోయిస్టుల హింస పెరగడం వల్లే ఆపరేషన్ కగార్‌ను ఉధృతం చేశారని అన్నారు. టెర్రరిజం, లెఫ్ట్ టెర్రరిజం ఒక్కటే అని రాంచందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీజేపీ ప్రత్యామ్నాయంగా ఎదుగుతోందని అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వస్తే అప్పుడు బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు.

# ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపు.. ముప్పు

మొదటి పేజీ తరువాయి

ఎత్తు పెంపునకు 1.70 లక్షల ఎకరాల భూ సేకరణ చేసేందుకు 70 వేల కోట్ల నిధులు విడుదలకు నిర్ణయం తీసుకుందని అన్నారు. ఆ నిర్ణయంపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారని తెలిపారు. డ్యామ్ ఎత్తు 5 మీ. ఎత్తు పెంచితే 100 టీఎంసీ నీటి నిల్వతో మహారాష్ట్రలో రెండు జిల్లాలు మునిగిపోతాయంటూ అభ్యంతరం వ్యక్తం చేశారని తెలిపారు. త్వరలోనే సుప్రీం కోర్టుకు కూడా పోతామని చెప్పారని అన్నారు. ఈ వారంలోనే కృష్ణా ట్రైబ్యూనల్ హియరింగ్ ఉందని ఆ సమాశానికి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు సీఎం రేవంత్ రెడ్డి హాజరై ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచడం వల్ల రాష్ట్రానికి జరుగుతోన్న నష్టాన్ని కృష్ణా ట్రైబ్యూనల్ అధికారులకు వివరించాలని కవిత డిమాండ్ చేశారు.

### రేవంత్ సర్కార్ మౌనం ఎందుకు

ఒక ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచితే తెలంగాణ కృష్ణా పరివాహక ప్రాంతం ఎడారిలా మారి క్రికెట్ ఆడుకునుడు తప్ప చేసిదేం లేదని కవిత అన్నారు. ఇప్పటికే నారాయణ్ పూర్ దాటి ఆల్మట్టి దాటి కృష్ణా నీరు తెలంగాణకు చేరడానికి ఆగస్టు దాటుతోందని అన్నారు. ఎగువ రాష్ట్రాల్లో బీభత్సంగా వర్షాలు పడితే తప్ప వరద నీరు రాష్ట్రానికి వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇక ఆల్మట్టి 5 మీటర్లు పెంచితే కృష్ణానది కనమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్



కుమార్ రెడ్డిలకు అర్థం అవుతుందా లేదా అని ప్రశ్నించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు కృష్ణా జలాలపై ఏళ్లకు ఏళ్లుగా పోరాటాలు చేశారని కానీ ప్రస్తుతం ఎందుకు మౌనంగా ఉంటోందని వారు తమను ప్రశ్నిస్తున్నారని తెలిపారు. పాలమూరు మీద సీఎంకు ప్రేమే లేదు.

తెలంగాణ ఉద్యమ సమయంలో స్వయంగా తాను కూడా కర్ణాటక భూభాగంలోకి వెళ్లి ఆల్మట్టి డ్యామ్ వద్ద పరిశీలన చేశానని కవిత అన్నారు. నాడు హైదరాబాద్ స్టేట్‌లో నిజాం ఆర్డీఎస్ ప్రాజెక్ట్ కట్టడానికి కర్ణాటకలో భూమి తీసుకుని పెట్టారని గుర్తు చేశారు. కానీ, గత 10, 12 ఏళ్లలో ఆర్డీఎస్ ప్రాజెక్టును కూడా పూర్తి చేసుకోలేకపోయామని అన్నారు. దాని బదులు గద్వాలలో తుమ్మిళ్ల, డిండి, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కడుతున్నా అన్ని అసంపూర్తిగానే ఉన్నాయని తెలిపారు. పాలమూరు పులిబిడ్డను అని చెప్పుకుని రేవంత్ రెడ్డి కూడా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ఒక్క పైసా నిధులు మంజూరు చేయడం లేదని ఇక్కడే ఆయనకు పాలమూరు మీద ప్రేమ లేదనే విషయం స్పష్టం అవుతోందని ఆరోపించారు. కృష్ణా నది నీళ్లపై కర్ణాటక కుట్రలు చేస్తోంటే ప్రభుత్వం మాట్లాడని ఆసహాయ స్థితి ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర రైంతాగాన్ని కాపాడేందుకు ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచొద్దని కాంగ్రెస్‌కు సుప్రీంల భావించే సోనియా గాంధీతో సీఎం సిద్ధరామయ్యకు రేవంత్ రెడ్డి ఓ ఫోన్ కాల్ చేయించాలని కవిత డిమాడ్ చేశారు.

### సుప్రీం కోర్టుకు వెళ్లాలన్నా పట్టించుకోవట్లే

విద్యార్థులు నిరుద్యోగులకు సంబంధించి గ్రూప్-1పై సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టు డివిజన్ బెంచ్‌తో పాటు సుప్రీం కోర్టుకు వెళ్తున్నారని మండిపడ్డారు. తద్వారా రాష్ట్రంలో భవిష్యత్తులో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్లు వేయడం ఆగిపోతాయనే ఆలోచన చేస్తున్నారని కవిత ఫైర్ అయ్యారు. కానీ, రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉందని ఆ విషయంపై ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లాలని చెప్పినా పట్టించుకోవడం లేదని కవిత ఆరోపించారు.

# కేంద్ర పథకాలు చేరువయ్యేలా అధికారులు పనిచేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్**



మహబూబాబాద్, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): గిరిజనులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరువయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. గురువారం నుండి శనివారం వరకు మూడు రోజులు జిల్లా మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ ద్వారా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు దేశి రామ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆది కర్మయోగి పథకానికి సంబంధించిన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని %×ణుజ% మహబూబాబాద్ లో మూడు రోజులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం చివరి రోజు ఈ కార్యక్రమం ఉద్దేశించి జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా జారీ చేయబడిన పథకాలన్నీ క్షేత్రస్థాయిలో గిరిజన ఆదివాసీలకు వాటి ఫలితాలు అందేలా ప్రతి ఒక్క అధికారి గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి ఒక్కరూ ఆది కర్మ యోగిల పనిచేయాలని చెప్పి కోరడం జరిగింది. ఆ తర్వాత జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ పురుషోత్తం మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గూడెలను అభివృద్ధి బాటలో నడపాలి ఆ ప్రజల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడాలని చెప్పి ఈ జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లకు మరియు బ్లాక్ లెవెల్ మాస్టర్ ట్రైనర్లకు కోరడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టరేట్లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా మాస్టర్ ట్రైనర్స్, బ్లాక్ లెవల్ ట్రైనర్స్ లకు ఆది కర్మ యోగి ఉద్దేశించి గిరిజన సంక్షేమ అధికారీ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సంబంధించిన శిక్షణ కార్యక్రమం అన్ని శాఖల అధికారుల సహాయంతో ఈనెల 22,23, తేదీలలోలో గ్రామస్థాయిలో ట్రైనర్లకు శిక్షణ అందించబడింది. ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజలకు వాటి యొక్క ప్రతిఫలాలను అందేలా తగు చర్యలు తీసుకుంటామని ప్రతిజ్ఞ పూనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్టర్ ట్రైనర్స్ ఏటిడిఓ ఆర్.బాస్కర్, డీపీఎం ఎ.శ్రీకాంత్, సీడీపీఓ నిలోఫర్ అజ్మీ, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ రావు, డాక్టర్ చటర్జీ, నాగరాజు, బ్లాక్ మాస్టర్ ట్రైనర్స్, మరియు గిరిజన సంక్షేమ శాఖ మహబూబాబాద్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒకే రోజు 50 టన్నుల యూరియా పంపిణీ



మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): రైతు భరోసా డేటా ఆధారంగా యూరియా పంపిణీ అందరికీ అందుబాటులో యూరియా 5 సొసైటీ కేంద్రాలలో ఒకే రోజు 50 టన్నుల యూరియా పంపిణీ. జిల్లా కలెక్టర్ శ్రీ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశానుసారం రైతులకు రైతు భరోసా డేటా ప్రకారం ముందస్తు సమాచారంను సొసైటీల ద్వారా, వ్యవసాయ శాఖ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, స్థానిక సిబ్బంది ద్వారా సమాచారం అందించి, తేదీ.20.09.2025 శనివారం నాడు నెల్లికుదురు మండలంలో 5 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కేంద్రాలలో 50 మెట్రిక్ టన్నుల (1110 బ్యాగులు) యూరియాను ఏకకాలంలో రైతులకు సక్రమంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో జినుగు మరియన్న జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్ Ch. నరేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమార్, SI Ch.రమేష్, సమస్త వ్యవసాయ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధికారులు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు. అందరికి యూరియా అందుబాటులో ఉంటుందని తెలుపనైనది.

# జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పోషణ మాసం కార్యక్రమం



రేగొండ, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని మడతపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం రోజున పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో నిర్వహించగా, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి జి. మల్లేశ్వరి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ పోషకాహార లోపం సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారకూడదన్నారు. ప్రతి అంగన్వాడీ టీచర్ తన పరిధిలో ఉన్న బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతను తెలియజేయాలని తెలిపారు. ఆకుకూరలు, పప్పులు, గుడ్లు, పాలు వంటివి తీసుకోవడం ద్వారా లభించే ప్రోటీన్స్, విటమిన్స్, మినరల్స్ మన శరీర రక్షణకు ముఖ్యమైనవని అన్నారు. వీటి గురించి సమాజంలో అవగాహన పెంచి, పోషణలోపం లేని సమాజం నిర్మించడానికి అందరం కృషి చేయాలని తెలియచేశారు. అలాగే కోడవటంచ సెక్టార్ ఆధ్వర్యంలో సమగ్రంగా కృషి చేస్తున్న అంగన్వాడీ టీచర్లందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ లక్ష్మి, ఎంపీపీఎస్ హెడ్మాస్టర్ భద్రయ్య, ఉపాధ్యాయులు, చైల్డ్ కోఆర్డినేటర్ జి. తిరుపతి, డిసిపియు నుండి సోషల్ కుమార్, ఆశా వర్కర్ శ్రీలత, పెద్ద సంఖ్యలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర బాలికలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): నాగపూర్ నుండి విజయవాడ వరకు నిర్మించనున్న కారిడార్ నిర్మాణంలో పెండింగ్‌లో ఉన్న 12 హెక్టార్ల భూ సేకరణ ప్రక్రియను సత్వరమే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి భూ సేకరణ ప్రక్రియపై సీఎస్ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణా రావు నాగపూర్ -విజయవాడ కారిడార్, మహాదేవపూర్-కాళేశ్వరం జాతీయ రహదారి వెడల్పుకు అటవీశాఖ భూ కేటాయింపు పురోగతిని సమీక్షించారు. రహదారుల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. జాతీయ రహదారులు ప్రజల రవాణా, ఆర్థికాభివృద్ధికి కీలకమని గుర్తు చేస్తూ, అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్ అండ్ బి డిఈ కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏఓ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మహర్షి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం

ములుగు, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలోని మహర్షి డిగ్రీ కళాశాలలో ఈరోజు ఎన్ఎస్ఎస్ 7 రోజుల ప్రత్యేక శిబిర సమావేశానికి సభాధ్యక్షులుగా కళాశాల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చి రెడ్డి వ్యవహరించగా ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ హాజరు అయినారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ టి సుధాకర్ సార్ ఏడు రోజులు జరిగే ప్రోగ్రామ్ కార్యక్రమాలు వివరించినారు. ముఖ్యఅతిథి బానోత్ రవిచందర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సమాజాన్ని చదవాలని సూచించారు పుస్తకాలు చదవడం ఎంత అయితే అవసరమో సామాజిక పరిస్థితులు అర్థం చేసుకోవడం కూడా అంతే ముఖ్యమని వివరించినారు ములుగులో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం పట్ల అవగాహనతో పాటు విద్యార్థులు సాంప్రదాయాల గూర్చి అర్థం చేసుకుంటారు అని వివరించారు గతంలో మహర్షి డిగ్రీ కళాశాలలో జరిగిన ప్రోగ్రామ్స్ లలో పంచాయతీరాజ్,స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నటువంటి కార్యక్రమాల్లో వారితో తాను హాజరు అయినట్టుగా తను గుర్తు చేసుకున్నారు. తర్వాత కళాశాల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి




ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థులలో కొత్త ఆలోచనలు అంది పుచ్చుకుని ముందుకు సాగుతారు అని అలాగే ఈరోజు కళాశాలలో బతుకమ్మ సంబరాలు జరిగినాయి. విద్యార్థులు వివిధ రకాల సాంప్రదాయ పూలను సేకరించి వాటితో బతుకమ్మను పేర్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు పాశ్చాత్య సంస్కృతి పట్ల ఆకర్షితులు కాకుండా సాంప్రదాయ వస్త్రాలు ధరించి వాటిలోని ఆనందాన్ని ఆస్వాదించారు అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అభి, వంశీ మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. సంజయ్ కుమార్ డైరెక్టర్ ఎస్,వెంకట్ రెడ్డి ప్రోగ్రాం ఆఫీసర్ టి,సుధాకర్ అధ్యాపకులు ఆర్ శాంత కుమార్, ఎస్, కుమార్, కే.నరేష్, రమ్య, అభిలాష్, వంశీ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎం, ఎమ్మెల్యే దిష్టి బొమ్మలకు శవయాత్ర

**కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రేలాపనలను ఖండిస్తూ బిఆర్ఎస్ నేతల నిరసన**



జయశంకర్ జిల్లా, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహిస్తూ అక్రమ ఇసుక రవాణాను ప్రోత్సహిస్తూనే కాంగ్రెస్ ఏమ్మెల్యే సొంత పార్టీ నాయకులతో రోడ్డు మీద ధర్నా నిర్వహించి, అధికారులను బాధ్యులను చేస్తూ నిన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మా గ్రామం, మా మండలం, మా వనరులు అంటూ ఎనలేని సవతి ప్రేమ వలకపోస్తూ చేసిన ధర్నా కార్యక్రమం తరువాత మొదటి నుండి ఇసుక అక్రమ రవాణా పై ఇసుక దోపిడీ అరికట్టాలని నిరసన కార్యక్రమాలు చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిని రాబందు అంటూ, ఇసుక మాఫియా డాన్ అంటూ పిచ్చి ప్రేలాపనలు చేస్తూ, దిష్టి బొమ్మ దహన కార్యక్రమానికి పిలుపునిచ్చిన నిన్న టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేసిన వాక్యలను ఖండిస్తూ మా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టి బొమ్మ దహన కార్యక్రమానికి, పిలుపునిస్తే పోలీస్ అధికారులు ముందస్తు అరెస్ట్ చేయగా నేడు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్ధన్, ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు భూపాలపల్లి 5 ఇంక్లైన్ చౌరస్తా సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహం ముందు సీఎం రేవంత్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దిష్టి బొమ్మలకు శవ యాత్ర నిర్వహించి, దహన సంస్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక అందించాలి

రేగొండ, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో, భూపాలపల్లి, పరకాల ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గండ్ర దంపతుల ఆదేశాల మేరకు రేగొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు పేరుతో, ఇసుక మాఫియా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందించాలి. ఆరోగ్య శ్రీ సేవలు నిలుపవేసినందుకు, రైతులకు యూరియా బస్తాలు సకాలంలో అందించడం,కాంగ్రెస్ పార్టీ పూర్తిగా, విఫలం అయిందన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ కి పోవడం రావడం తప్ప చేసిందేమి లేదు. ఇచ్చిన హామీలను వెంటనే చేయాలి. కాంగ్రెస్ డౌన్, డౌన్ అంటూ నినాదలు చేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధడి కరుణాకర్ రెడ్డి, సామల పాపిరెడ్డి, గంపల లింగన్న,బానోత్ బిక్య నాయక్,కానుగంటి శ్రీనివాస్, రఘుసాల తిరుపతి,బండి రమేష్, కుమార్, ఎడ్ల అనుష్



రెడ్డి,దాట్ల రాజేందర్, ముద్దామల్ల సమ్మయ్య, బావండ్లపల్లి శోభన్,తాళ్లపల్లి చింటూ గౌడ్,బానోత్ వినోద్, శ్రీపతి నాగరాజు,రాజి రెడ్డి,ల్యాదల్ల కిరణ్, మల్లెబోయిన స్వామి, కిరణ్, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో స్ఫూర్తి కార్యక్రమం

### మానసిక దృక్పథాన్ని పెంపొందించడానికి స్ఫూర్తి కార్యక్రమం

### టీచర్స్, పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహణ



వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచనల మేరకు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు గత విద్యా సంవత్సరం నుండి స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని 107 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, విద్యాసంస్థల్లో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. స్ఫూర్తి కార్యక్రమాల్లో భాగంగా ఈ విద్యా సంవత్సరం విద్యార్థులలో జీవిత నైపుణ్యాలు పెంచేందుకు జిల్లాస్థాయి, మండల ప్రత్యేక అధికారుల, సంబంధిత విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో అనుభవం కలిగిన విశ్రాంత అధ్యాపకులు, స్ఫూర్తి కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థుల్లో ఎదురయ్యే సమస్యలు, పోటీ తత్వం, ఒత్తిడిలో సమయ స్ఫూర్తి తదితర అంశాలపై ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంచుకోనుటకు విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతోంది. యూనిసెఫ్, యునెస్కో, డబ్ల్యూహెచ్ఓ, ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొన్న అంశాల ఆధారంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదచే ప్రత్యేకంగా స్ఫూర్తి కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. స్ఫూర్తి కార్యక్రమం అనంతరం జిల్లావ్యాప్తంగా 107 ప్రభుత్వ పాఠశాలలు విద్యాసంస్థల్లో నేడు ప్రత్యేకంగా పేరెంట్స్ నిర్వహించి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల మధ్య సమన్వయం ఏర్పరచడంతో పాటు విద్యార్థుల్లో బోధన పరివర్తన, వ్యక్తిత్వ వికాసం సమస్యల పరిష్కారం తదితర అంశాలపై చర్చించి విద్యార్థుల శ్రేయస్సు దిశగా చర్యలు తీసుకోవడం జరిగింది. శనివారం జిల్లావ్యాప్తంగా నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమాల్లో



చెన్నారావుపేట మండలం జడ్.పి.హెచ్.ఎస్ ఉప్పరపల్లి పాఠశాలలో జిల్లా పరిషత్ సీఈవో మరియు డి ఆర్ డి ఓ రామిరెడ్డి పాల్గొనగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నర్సంపేటలో పాల్గొన్నారు. శంభునిపేట తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో డి బి సి డి ఓ పుష్పలత, పర్వతగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా సహకార అధికారి నీరజ, ప్రభుత్వ జూనియర్ కళాశాల గీసుకొండ లో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సురేష్, ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఎక్సైజ్ సూపర్డెంట్ మురళీధర్, వరంగల్ సుందరయ్య నగర్ లోని జడ్.పి.హెచ్.ఎస్ లో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సంధ్యారాణి, సంగేమ్ మండలం మొండ్రాయి జడ్పీహెచ్ఎస్ లో డిఎండబ్ల్యూ రమేష్, వర్ధన్నపేట మండలం ఇల్లంద జడ్పీహెచ్ఎస్ లో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, రాయపర్తి మండలంలోని కొత్తూరు జడ్పీహెచ్ఎస్ లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, ఆయా పాఠశాలలకు కేటాయించిన జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులు,మండల ప్రత్యేక అధికారులు, ప్రాధానోపాధ్యాయులు, విశ్రాంత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నాయకులే అక్రమ ఇసుక రవాణా దొంగలు

### మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా



మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఆయన సతీమణి గండ్ర జ్యోతిలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, టేకుమట్ల మండలం బీఆర్ఎస్ నాయకుల అరెస్టును నిరసిస్తూ, ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ, మొగుళ్లపల్లి మండల కేంద్రంలో శనివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, అక్రమ ఇసుక రవాణా అదుపు చేయవలసిన నాయకులే.. అడ్డగోలుగా, అర్ధరాత్రిలుగా, అడ్డు అదుపు లేకుండా ఇతర జిల్లాలకు తరలిస్తున్నారన్నారు. మళ్లీ ఏం ఎరగనట్టు కాంగ్రెస్ నాయకులే రోడ్డెక్కి ధర్నాలు చేయడం ఏంటని మండిపడ్డారు. దయ్యాలు వేదాలు వల్లినట్లు సొంత పార్టీ దొంగలే ఇసుకను తరలించుకుపోతుంటే ప్రతిపక్షం పైన నోరు కాంగ్రెస్ నాయకులు నోరు జారడం సరికాదన్నారు. గ్రూపు రాజకీయాలతో గుడులు, బడులు పేరులమీదుగా రాత్రింబవళ్లు అక్రమ ఇసుక రవాణాను తరలిస్తుంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదా అని దుయ్యబట్టారు. అభివృద్ధి పైన ధ్యాస లేక ప్రతిపక్ష పాత్రులైన గండ్ర దంపతుల పైన బురద జల్లే రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి అక్రమ ఇసుక రవాణాలను అరికట్టాలని, దీనికి భూపాలపల్లి ఎమ్మెల్యే బాధ్యత వహించాల్సి వస్తుందని డిమాండ్ చేశారు. లేనియెడల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి మాజీ సర్పంచులు, నైనా కంటి ప్రభాకర్ రెడ్డి, దానవేణ రాములు, గూడెపు శ్రీనివాస్, గాలి చంద్రమౌళి, బద్దం జయపాల్ రెడ్డి, నాయకులు గద్దం రాజు గౌడ్, ముడుపు రవీందర్, చెక్క శ్రీధర్, దేవునూరి కుమార్, బోయిని స్వామి, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ రాజు పటేల్, గ్రామ అధ్యక్షులు గుడిమిళ్ళ రమేష్, చేరిక సురేష్, గంట రామ్ రెడ్డి, మండల యూత్ నాయకులు జాన్నె రాజు, జన్నె కమలాకర్, రెళ్ళ రమేష్, అప్పం ఐలయ్య, మరియు వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

## సాగుకు సరిపడా సరఫరా : ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్





జనగామ జిల్లా, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): రైతుల సాగు అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో యూరియా నిల్వలను సమృద్ధిగా సమకూర్చినట్లు ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల సమన్వయంతో అన్ని మండలాల్లో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు

**మండల వారీ యూరియా లభ్యత (20.09.2025 నాటికి)**

ఘనపూర్ డివిజన్ – 120 మె.టన్
రఘునాథపల్లి – 34 మె.టన్
లింగాలఘనపూర్ – 27 మె.టన్
జాఫర్‌గడ్ – 20 మె.టన్
ఘనపూర్ స్టేషన్ – 20 మె.టన్
చిల్పూర్ – 20 మె.టన్
పాలకుర్తి డివిజన్ – 100 మె.టన్
పాలకుర్తి – 40 మె.టన్
దేవరుప్పుల – 25 మె.టన్
కోడకండ్ల – 35 మె.టన్
జనగామ డివిజన్ – 60 మె.టన్
తరిగొప్పుల – 10 మె.టన్
నర్మెట్ట – 15 మె.టన్
బచ్చన్నపేట – 15 మె.టన్
జనగామ – 20 మె.టన్

ప్రభుత్వ సంస్థల ద్వారా అందుబాటులో ఉన్న యూరియా: 280 మె.టన్

అదనంగా, ప్రైవేట్ రీటైల్ దుకాణాలలో 200 మె.టన్ యూరియా లభ్యం. రేపటికి NFL కంపెనీ నుండి 500 మె.టన్ యూరియా రేక్ చేరుకో నుంది. ఈ విధంగా, ప్రభుత్వ & ప్రైవేట్ నిల్వలను కలిపి జిల్లాలో మొత్తం 1000 మెట్రిక్ టన్నులకుపైగా యూరియా నిల్వలు రేపటినాటికి అందుబాటులోకి రానున్నాయి. రైతుల కోసం సమయానుకూలంగా యూరియా సరఫరా జరిగేలా జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందన్నారు. ప్రతి మండలానికి తగిన కోటా కేటాయించామని రైతులు తమకు కేటాయించిన ప్రభుత్వ PACS, నూజాూ, MARKFED, AGROS, FPCL% వంటి సంస్థల ద్వారా లేదా ప్రైవేట్ రీటైల్ షాపుల ద్వారా యూరియా పొందవచ్చన్నారు. ప్రతి రైతు తన అవసరానికి అనుగుణంగా యూరియా కొనుగోలు చేసుకోవచ్చని రేపటికి NFL రేక్ చేరుకోవడంతో జిల్లాలో నిల్వలు మరింత పెరుగుతాయన్నారు. జిల్లా రైతులు ప్రశాంతంగా సాగు పనులను కొనసాగించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు, మండల స్థాయి సిబ్బంది, సహకార సంఘాలు సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలో యూరియా కొరతకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం లేదని రైతులు ఆందోళనకు గురి కాకుండా సాగు పనులు చేసుకోవచ్చన్నారు

## రైతులను నిండా ముంచింది కాంగ్రెస్ ప్రభుత్వం

### చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే



పరకాల, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి అన్నంపెట్టే రైతన్నలను నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు ఛీ కొడుతున్నారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం నడికూడ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన రైతు కళ్యాణపు రాజమొగిలి (రవి) యూరియా కోసం వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొనగా తీవ్రగాయాలపాలై హనుమకొండలోని ప్రయివేటు హాస్పిటళ్లలో చికిత్స పొందుతున్న ఆయనను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా రవి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రైతుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నదని విమర్శించారు. పులిగిల్ల గ్రామానికి చెందిన రైతులకు వరికోలు గ్రామంలో టోకెన్లు ఇవ్వడమేంటి అక్కడ టోకెన్ తీసుకొని పరకాలలో సొసైటీలో యూరియా ఇవ్వడమేంటని ప్రశ్నించారు. ఎలాగైనా పంటలను దక్కించుకోవాలనే ఆరాటంతో యూరియా కోసం బయలుదేరిన రైతులను రోడ్డు ప్రమాదాలపాలై ప్రాణాలు కోల్పోతున్న మొద్దు నిద్రలో ఈ ప్రభుత్వం ఉన్నదని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ పాలనలో ఇలాంటి సంఘటలకు తావులేదన్నారు. రైతులకు కావాల్సిన ఎరువులు,విత్తనాలు అందుబాటులో ఉంచిన ఘనత కేసిఆర్ గారిదన్నారు. రైతులెవరూ అధైర్య పడొద్దని, ధైర్యంగా నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడి యూరియా తెచ్చుకుందామని అన్నారు. మీకు అండగా బిఆర్ఎస్ ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. రైతులను గోసపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వారి ఉసురు తగులుతుందని అన్నారు. పరకాల ఆర్టీసీ డీఎం, అగ్రికల్చర్ అధికారులతో ఫోన్లో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే ప్రమాదంలో కాలువిరిగిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల పనులు సజావుగా కొనసాగుతున్నాయి



జనగామ జిల్లా, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ రహదారుల పనుల ప్రగతిపై హైదరాబాద్ నుండి రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు. జిల్లా నుండి అదనపు కలెక్టర్ (రెవెన్యూ)బెన్ షాలోమ్ తో కలిసి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని దుద్దేడలో 365 బి జాతీయ రహదారి పనులు సాఫీగా కొనసాగుతున్నట్లు కలెక్టర్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కి వివరించారు. 51 శాతం పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన పనులు సజావుగా జరుగుతున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ గోపిరామ్, జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



హనుమకొండ జిల్లా, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): హనుమకొండ చారిత్రక వేయి స్తంభాల ఆలయం వద్ద రాష్ట్రస్థాయి బతుకమ్మ వేడుకల ప్రారంభోత్సవ ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద చేస్తున్న ఏర్పాట్లను మున్సిపల్, పోలీస్, విద్యుత్, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డిసిపి షేక్ సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి వివిధ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేసి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుద్దీపాలను అమర్చాలని, తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. బతుకమ్మ ఉత్సవంలో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొంటారు కాబట్టి మహిళా పోలీసులు ఎక్కువ సంఖ్యలో బందోబస్తులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఏసీపీ నరసింహారావు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు

**అదే మనకు అతిపెద్ద శత్రువు**

**విదేశాలపై ఎంతగా ఆధారపడితే అంతగా విఫలం అవుతాం**

**ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక**



**గాంధీనగర్ :** హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని మోదీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మన దేశం అంతలా విఫలం అవుతుంది. మనమంతా కలిసి భారత్‌ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు- ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. నేడు భారత్ విశ్వబంధు స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించా లి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు. ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదే శం లో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నా మన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

## వీసా ధరలు విపరీతంగా పెంపు

**మోడీకి ట్రంప్ రిటర్న్ గిఫ్ట్ : కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎద్దేవా**

**న్యూఢిల్లీ :** హెచ్ -1 బి వీసా దరఖాస్తుల వార్షిక రుసుము లక్ష డాలర్లకు విధించాలనే అమెరికా నిర్ణయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఇది మోడీ ఇటీవల జరుపుకున్న పుట్టినరోజు సందర్భంగా ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ అని ఖర్గే అభివర్ణించారు. 'మీరందుకున్న రిటర్న్ గిఫ్టలతో భారతీయులు బాధపడుతున్నారు. మీ అబ్కి బార్ ట్రంప్ సర్కార్ ప్రభుత్వం నుండి ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్. హెచ్ 1- బి వీసా లక్ష డాలర్ల పెంపు వల్ల భారతీయ టెక్ కార్మికులను తీవ్రంగా దెబ్బతీసింది. అమెరికాలో హెచ్ -1బి వీసా హోల్డర్లలో 70 శాతం మంది భారతీయులే' అని ఖర్గే శనివారం తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. భారత జాతీయ ప్రయోజనాలే అత్యున్నతమైనవి. బేర్ హగ్స్, హాలో నినాదాలు, మోడీ.. మోడీ అని జపించేలా చేయడం విదేశాంగ విధానం కాదు. విదేశాంగ విధానం అంటే.. మన జాతీయ ప్రయోజనాలను కాపాడడం. భారతదేశాన్ని మొదటి స్థానంలో ఉంచడం. జ్ఞానం, సమతుల్యతతో స్నేహాలను నడిపించడం. దీనిని మన దీర్ఘకాలిక స్థితిని దెబ్బతీసే ప్రమాదం ఉన్న ఉపరితల ధైర్యసాహసాలకు తగ్గించలేము' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. పెహల్గామ్ దాడి సందర్భంగా భారత్ తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ సమయంలో.. భారత్ - పాకిస్తాన్‌ల మధ్య యుద్ధాన్ని తానే ఆపినట్లు- ట్రంప్ పదేపదే చెబుతున్నారు. భారత్ ఎగుమతులపై 50 శాతం సుంకాలు విధించారు. దీంతో దాదాపు పది రంగాల్లో భారత్ 2.17 లక్షల కోట్ల డాలర్లు నష్టపోయినట్లు- అంచనా వేయబడిందని ఖర్గే పోస్టులో పేర్కొన్నారు. భారతీయ అవుట్‌సోర్సింగ్‌ను లక్ష్యంగా చేసుకుని చాబహార్ పోర్టు మినహాయింపు ఎత్తివేయడతో మన వ్యూహాత్మక ప్రయోజనాలకు నష్టం వాటిల్లింది. భారతీయ వస్తువులపై వందశాతం సుంకం విధించాలని ఇయు ఇచ్చిన పిలుపు కూడా అంతే అని ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శించారు.

## యూరోపియన్ విమానాశ్రయాలపై సైబర్‌దాడి

**పలు విమానాలు రద్దు..కొన్ని ఆలస్యం**

**న్యూఢిల్లీ :** లండన్‌లోని హీత్రో, బెల్జియంలోని బ్రసెల్స్, జర్మనీలోని బెర్లిన్ సహా పలు యూరోపియన్ విమానాశ్రయాలు సైబర్‌దాడికి గురయ్యాయి. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలిగింది. సైబర్ నేరగాళ్లు సర్వీస్ ప్రొవైడర్లను లక్ష్యంగా చేసుకోవడంతో చెక్-ఇన్, బోర్డింగ్ వ్యవస్థలు వంటి సేవలు నిలిచిపోయినట్లు- విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. విమానాశ్రయ సేవల్లో అంతరాయం నెలకొనడంతో అనేక విమానాలు ఆలస్యం కాగా.. పలు విమానాలు రద్దయినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. దీంతో వివిధ దేశాలకు వెళ్లాల్సిన వేలాదిమంది ప్రయాణికులపై ప్రభావం పడింది. విమానాల స్థితిని తెలుసుకోవడానికి సంబంధిత వెబ్‌సైట్లను పరిశీలిస్తూ ఉండాలని విమానాశ్రయ అధికారులు ప్రయాణికులకు సూచించారు. సైబర్ దాడి కారణంగా బ్రసెల్స్ విమానాశ్రయంలోని ఆటోమేటెడ్ చెక్‌ఇన్, బోర్డింగ్ సేవలు పనిచేయడం లేదని అక్కడి అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం సిస్టమ్‌ను సరిచేసేందుకు తమ సాంకేతిక బృందం శ్రమిస్తోందని..త్వరలో సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఇప్పటికే విమానాశ్రయానికి చేరుకున్న ప్రయాణికుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు- చేసినట్లు- తెలిపారు. యూరప్‌లోని దాదాపు అన్ని ప్రఖ్యాత విమానాశ్రయాలు సైబర్ దాడికి గురైనట్లు- అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. సిస్టమ్ ప్రొవైడర్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య వల్ల విమానాలు ఆలస్యమవ్వడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నట్లు- తెలిపాయి.

# యువత ఆకాంక్షలు విస్మరిస్తే తస్మాత్ జాగ్రత్త

**ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు తప్పవు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక**




**హైదరాబాద్,సెప్టెంబర్20 :** యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి. రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్-మసీద్, ఎవరు ఏం తింటున్నారు.. ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయం సాధించారని ఆరోపించారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను మోడీ గాలికొదిలేశారన్నారు. చైనా, జపాన్, అమెరికా వంటి పశ్చిమ దేశాలతో పోటీ-పడి వారిని అధిగమించే ప్రయత్నం చేయాలే తప్ప, మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత, రాజకీయాల్లోకి కూడా రావాలని కెటిఆర్ చెప్పారు. రాజకీయాలు యువత భవిష్యత్తును నిర్ణయిస్తున్నప్పుడు, యువత ఎందుకు రాజకీయాలను నిర్ణయించలేరు.. అని యువతకు పిలుపునిచ్చారు. ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే భారతదేశం మాత్రం యవరక్తంతో ఉరకలెత్తుతోందని అన్నారు. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు సమానంగా ఉండేవని, అప్పుడు చైనా తలసరి ఆదాయం 300 డాలర్లు అయితే మనది 500 డాలర్లు అని పేర్కొన్నారు. కానీ, 40 ఏళ్ల తర్వాత చూస్తే, ఇండియా ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లకే పరిమితం అయితే, చైనా 20 ట్రిలియన్ డాలర్లకు ఎదిగిందని వివరించారు. ఇప్పుడు చైనా తలసరి ఆదాయం 13,000 డాలర్లు అయితే మనది కేవలం 2,700 డాలర్లే అని పేర్కొన్నారు. చైనా మనల్ని ఎలా దాటిపోయిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కోరారు. అమెరికా, యూరప్‌లతో చైనా పోటీపడితే, మనం మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతున్నామని అన్నారు. అణుబాంబు దాడితో సర్వనాశనమైన జపాన్, కేవలం 23 ఏళ్లలోనే విధ్వంసం నుంచి వికాసం వైపు పయనించిందని గుర్తుచేశారు. 1945లో హీరోషిమా, నాగసాకిలపై అణుదాడి జరిగి లక్షలాది మంది చనిపోయినా జపాన్ కుంగిపోలేదన్నారు. ఎన్నో భౌగోళిక అననుకూలతలు ఉన్నా, ప్రకృతి వైపరీత్యాలు ముంచెత్తినా వాటన్నింటిని తట్టుకుని అద్భుత ఆవిష్కరణలు, పారిశ్రామికీకరణతో నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్ ఎదిగిందని పేర్కొన్నారు. జపాన్ సాధించినప్పుడు భారతదేశం ఎందుకు సాధించలేకపోయిందో ప్రతీ ఒక్కరు ఆలోచించాలని కోరారు. గత పదేళ్లలో తెలంగాణ సాధించిన ప్రగతిని కెటిఆర్ సోదాహరణలతో వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉందని, ప్రపంచంలోనే అమెజాన్‌కు అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని, కేవలం 10 సంవత్సరాల్లోనే తెలంగాణ ఇన్ని చేయగలిగినప్పుడు, మిగతా భారతదేశం ఎందుకు చేయలేకపోయిందని నిలదీశారు.

## ట్రంప్ నిర్ణయంతో అమెరికాకే కష్టాలు

**నిపుణులు ఇక యూఎస్ గడప తొక్కరు... వికసిత్ భారత్‌కు ఇది టర్బో ఛార్జర్**

**వీసా ధరలపై నీతి ఆయోగ్ మాజీ సిఇవో అమితాబ్‌కాంత్**

**న్యూఢిల్లీ:** హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం తీసుకున్న నిర్ణయంపై నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ స్పందించారు. ఆ చర్య అమెరికానే ఉక్కిరిబిక్కిరి చేస్తుందని వ్యాఖ్యానించారు. ట్రంప్ విధించిన లక్ష డాలర్ల హెచ్-1బీ వీసా ఫీజు యూఎస్ ఆవిష్కరణలకు ఊపిరాడకుండా చేస్తుంది. భారతదేశాన్ని టర్బోఛార్జ్ చేస్తుంది. ప్రపంచస్థాయి ప్రతిభకు తలుపులు మూసేయడం వల్ల అమెరికాలో ఏర్పడాల్సిన ల్యాబ్స్, పేటెంట్లు-, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు బెంగళూరు, హైదరాబాద్, పుణె, గుర్గావ్‌లకు వచ్చేస్తాయి. దాంతో భారతదేశంలో అత్యుత్తమ వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు వికసిత్ భారత్ దిశగా దేశ పురోగతికి దోహదం చేసే అవకాశం ఉంది. అమెరికాకు నష్టం కలిగించే ఈ నిర్ణయం భారత్‌కు లాభం చేకూర్చనుందని అమితాబ్‌కాంత్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మన దేశానికి మేలు చేకూర్చుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇదొక నిర్లక్ష్యపూరిత ప్రయత్నం. మన శ్రామికశక్తిని ఎంతోకాలంగా బలోపేతం చేసిన, ఆవిష్కరణలకు దోహదం చేసిన, లక్షలాది మంది అమెరికన్లకు ఉపాధి కల్పించే పరిశ్రమలను ఏర్పాటు-చేయడంలో సహాయపడిన అధిక నైపుణ్యం కలిగిన కార్మికులను అమెరికా నుంచి దూరం చేయడమే అవుతోందపి యూఎస్ కాంగెస్ సభ్యుడు రాజా కృష్ణమూర్తి అన్నారు. హెచ్-1బీ ప్రోగ్రామ్ అనేది ఆవిష్కరణలకు ప్రాణాధారం. దానిద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాలెంట్‌ను అమెరికా ఆకర్షిస్తోంది. ఈ ఫీజు వల్ల ఇకపై అడ్డంకులు ఎదురుకానున్నాయి. భిన్నమైన టాలెంట్ ఆధారంగా నడిచే చిన్న వ్యాపారాలు, స్టార్టప్‌లను అణచివేస్తుంది. ఆర్థికవ్యవస్థ దూసుకెళ్లేందుకు ఉపకరించే నిపుణులను దూరం చేస్తుందని జోబైడెన్ మాజీ సలహాదారు అజయ్ భుటోరియా అన్నారు. ఈ నిర్ణయం దురదృష్టకరమని పలువురు నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సాఫ్ట్‌వేర్, టెక్ పరిశ్రమకు నష్టం చేకూర్చనుందని అంచనా వేస్తున్నారు. స్టెమ్ కోర్సు ద్వారా యూఎస్ విద్యాభ్యాసం చేసినవారిపై ఇప్పటికే ఏఐ, టారిఫ్‌లు ప్రభావం చూపుతుండగా, ఈ ఫీజు పెనుభారం కానుందని చెప్తున్నారు. ఇకపై అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుంది. దాంతో ఆ సంస్థలు వారిని నియమించుకునేందుకు మొగ్గు చూపకపోవచ్చని తెలుస్తోంది.

## అమెరికా వీసాలతో టెక్ కంపెనీలపై భారం

**నాస్కామ్ సర్వీసెస్ కంపెనీ ఆందోళన**

**న్యూఢిల్లీ :** హెచ్-1బీ వీసా రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా తీసుకున్న నిర్ణయం భారత టెక్ కంపెనీలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ ఆందోళన వ్యక్తంచేసింది. ఈ పరిణామాలతో ఆఫ్‌షోర్ ప్రాజెక్టులకు అంతరాయం కలిగిస్తుందని తెలిపింది. అంతేకాకుండా 24గంటల్లోనే దీనిని అమలు చేస్తున్నట్లు- చెప్పడం కూడా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపార సంస్థలు, నిపుణుల్లో మరింత అనిశ్చితికి కారణమైందని ఆందోళన వ్యక్తం చేసింది. హెచ్-1బీ వీసా రుసుము ఆదేశాలకు సంబంధించిన వివరాలను విశ్లేషిస్తున్నాం. ఇటువంటి ధోరణి అమెరికా ఆవిష్కరణల వ్యవస్థతోపాటు- ఉద్యోగాలపైనా తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఈ వీసాలపై అంతర్జాతీయ, భారత కంపెనీల కోసం అమెరికాలో పనిచేస్తున్న భారతీయులపైనా ప్రభావం చూపుతుందని నాస్కామ్ వెల్లడించింది. అయితే, తాజా ప్రకటన నేపథ్యంలో మార్పులకు సంబంధించి -ల్గ÷కె-ంట్‌లతో ఆయా కంపెనీలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపింది. మరోవైపు హెచ్-1బీ వీసా రు-సుము సాధారణంగా 2వేల నుంచి 5వేల డాలర్లుగా ఉంటు-ంది. ప్రస్తుతం దీన్ని లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా నిర్ణయం తీసుకుంది. ఈ వీసా కార్యక్రమం కింద భారత్‌కు చెందిన అనేక కంపెనీలు ప్రయోజనం పొందుతున్నాయి.

## మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

**ఎక్స్ వేదికగా ప్రకటించిన కేంద్ర సమాచార శాఖ**

**బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రశంసలు**


**23నజరిగే కార్యక్రమంలో అవార్డు బహుకరణ**

**అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ :** మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్‌ను అత్యంత ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. శనివారం కేంద్ర సమాచార, ప్రసారశాఖ ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. 2023 సంవత్సరానికి గానూ మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోనున్నారు. నటుడు, దర్శకుడు, నిర్మాతగా భారతీయ చలన చిత్రరంగానికి ఆదర్శవంతమైన సేవలను అందించారని పేర్కొంది. మోహన్‌లాల్ అద్భుత ప్రతిభ, వైవిధ్యం, కృషి, పట్టుదల భారతీయ సినీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయమని కొనిడియాడింది. ఈనెల 23న జరిగే 71వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో మోహన్‌లాల్ ఈ అవార్డును అందుకోనున్నారు. సినిమా నరంగంలో దాదాసాహెబ్ అవార్డు అత్యుత్తమైనదిగా గుర్తిస్తారు. మోహన్‌లాల్ ఇప్పటివరకూ మొత్తం 6 జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. ఉత్తమ నటు-డిగా రెండు, స్పెషల్ జ్యూరీ అవార్డులు విభాగాల్లో నాలుగు విభాగాల్లో అవార్డు కైవసం కాగా, నిర్మాతగా 'వానప్రస్థానం' చిత్రానికి మరో అవార్డు వచ్చింది. కేరళ రాష్ట్ర అవార్డులు, ఫిలిం ఫేర్ అవార్డులు ఆయన కొత్తేమీ కాదు. సినిమాకు చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డులతో సత్కరించింది. ఇప్పుడు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుతో ఆయన గౌరవాన్ని మరింత పెంచింది.మలయాళం సహా 5 భాషల సినిమాల్లో మోహన్‌లాల్ నటించి మెప్పించారు. భారతీయ సినీ పరిశ్రమకు మోహన్ లాల్ చేసిన సేవలు, ఆయన సినీ ప్రస్థానం ఆదర్శనీయం అని.. నటు-డిగా, దర్శకుడిగా, నిర్మాతగా భారతీయ సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలకు గానూ 'దాదా సాహెబ్ ఫాల్కే' అవార్డు ప్రకటించినట్లు- భారత సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలిపింది. మోహన్ లాల్ ప్రస్తుతం హీరోగా నటిస్తున్న చిత్రాల్లో ఒకటి 'వృషభ'. హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ మూవీపై అనౌన్స్‌మెంట్ నుంచే అంచనాలు ఏర్పడ్డాయి. నంద కిషోర్ దర్శకత్వంలో కనెక్ట్ మీడియా, బాలాజీ -టెలిఫిలిమ్స్‌తో కలిసి అభిషేక్ వ్యాస్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ మూవీ టీజర్ ఇప్పటికే విడుదలైంది. 'యుద్ధాలు, భావోద్వేగాలు, గర్జన'.. ఈ సినిమా కథ ఇదే. మైథాలజీతో పాటు- యాక్షన్, డ్రామా, సస్పెన్స్ ఇలా అన్నికమర్షియల్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో మోహన్ లాల్ నట విశ్వరూపాన్ని చూస్తారని మేకర్స్ చెప్పారు. తెలుగు, మలయాళం భాషల్లో ఏకకాలంలో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. హిందీ, కన్నడ భాషల్లోనూ సినిమా రిలీజ్ కానుంది. తెలుగులో ఆయన నటించిన జనతా గ్యారేజ్ మంచి పేరు సంపాదించింది. మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపికైన సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు. ఆయనతో కలిసి దిగిన ఫొటోను పంచుకుంటూ మోహన్‌లాల్ నట వైవిధ్యాన్ని ప్రధాని ప్రశంసించారు. మలయాళ సినిమాకు దివిటీలా నిలిచారని కొనియాడారు. కేవలం మలయాళమే కాకుండా, తెలుగు, తమిళ, కన్నడ, హిందీ చిత్రాల్లోనూ అద్భుతమైన పాత్రలు పోషించారని, ఎంతో స్ఫూర్తిని నింపారని అన్నారు. మరో మలయాళ స్టార్ మమ్ముట్టి కూడా మోహన్‌లాల్‌కు అభినందనలు తెలిపారు. తనకు మోహన్‌లాల్ సోదరుడివంటివారని, ఆయన అద్భుత సినీ ప్రయాణినికి ఈ అవార్డు తగిన గుర్తింపు అని అన్నారు.

# మెగ్నీషియం ప్రయోజనాలు తెలుసా..?




మానవ శరీరంలో ఉండే అత్యంత సమృద్ధమైన ఖనిజాల్లో మెగ్నీషియం ఒకటి. చాలా పోషకాలు మనల్ని ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. కొన్ని పోషకాల లోపంతో ఇబ్బంది లేకపోయినా.. మరికొన్ని పెరుగుదలకు చాలా అవసరం. అవి లేకుండా జీవించడం కష్టం. అలాంటి పోషకాలలో మెగ్నీషియం ఒకటి. ప్రపంచవ్యాప్తంగా నలుగురిలో ఒకరు మెగ్నీషియం లోపంతో బాధపడుతున్నారని నిపుణులు పేర్కొంటున్నారు. మనలో 80శాతం మంది జనం మెగ్నీషియంను తీసుకోవడం లేదట. ఈ ఖనిజం లోపంతో తలనొప్పులు, ఆందోళన, కుంగుబాటు, ఒత్తిడి లక్షణాలు ఉధృతమవుతాయని వైద్యులు చెబుతున్నారు. అందువల్ల మెరుగైన ఆరోగ్యం కోసం మీ డైట్ను సరిచూసుకోవడం తప్పనిసరి. ఈ ఖనిజం ఆహారాన్ని శక్తిగా మార్చడం, కణాలను బాగు చేయడం, అమైనో ఆమ్లాలను ఉపయోగించి ప్రొటీన్లను తయారు చేయడం, కండరాల కణజాలం సడలించడానికి కూడా దోహదపడుతుంది.

**మెగ్నీషియం గురించి..**

మన శరీరం సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన ఏడు సూక్ష్మమైన ఖనిజాల్లో మెగ్నీషియం ఒకటి. మానవులు రోజుకు కనీసం 100 మిల్లీగ్రాముల మెగ్నీషియం తీసుకోవాలని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. రెగ్యులర్గా మెగ్నీషియం తీసుకోవడం వల్ల అల్జీమర్స్, టైప్-2 డయాబెటిస్, కార్డియో వాస్కులర్ డిసీజ్, మైగ్రేన్ను నియంత్రించడంతో పాటు నయం చేయొచ్చు. మెగ్నీషియం అనేక ఆహార పదార్థాలలో లభిస్తుంది. మన శరీరంలో ఈ ఖనిజం అవసరాన్ని తీర్చడం కోసం రోజువారీ ఆహారంలో భాగమయ్యేలా చూసుకోవాలి. మెగ్రీషియంను రెగ్యులర్గా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు కొన్ని మీ కోసం..

**రక్తపోటును తగ్గిస్తుంది**

మెగ్నీషియంను రెగ్యులర్గా తీసుకోవడం ద్వారా శరీరంలోని రక్తపోటు స్థాయిలను సాధారణ స్థితికి తెస్తుంది. అలాగే బాడీలో రక్తపోటు స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది. రక్తపోటుతో బాధపడుతున్న రోగులకు చికిత్స చేయడానికి సహాయ పడుతుంది. ఇది ఇది రక్తపోటు స్థాయిలు తరచుగా పెరగడానికి దారితీస్తుంది. నిరంతరం అధిక రక్తపోటు స్ట్రోక్ ప్రమాదాన్ని, గుండెకు సంబంధించిన వివిధ రకాల వ్యాధులను కూడా పెంచుతుంది. కాబట్టి, ఈ ఖనిజాన్ని రెగ్యులర్గా తీసుకోవడం వల్ల శరీరంలోని రక్తపోటు స్థాయిలను సమతుల్యం చేయడం ద్వారా గుండెజబ్బులకు సంబంధించిన రిస్కు దూరం చేసుకోవచ్చు.

**షుగర్ లెవల్ తగ్గిస్తుంది..**

శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలపై మెగ్నీషియం ప్రభావాలను టైప్ 2 మధుమేహంతో బాధపడే రోగులకు అత్యంత లాభదాయకంగా ఉంటుంది. కాబట్టి మధుమేహంతో బాధపడుతున్న వారు రక్తంలో చక్కెర స్థాయి పెరగకుండా శరీరంలో ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరిచేందుకు ఈ ఖనిజాన్ని తప్పనిసరిగా రెగ్యులర్ డైట్లో చేర్చుకోవాలి.

**మైగ్రేన్, తలనొప్పిని నయం చేస్తుంది..**

పార్శ్వపు తలనొప్పి లేదా మైగ్రేన్తో చాలా మంది బాధపడుతున్నారు. నొప్పితో తలలో ఏదో కొట్టుకుంటున్నట్లుగా ఉంటుంది. తరుచూ తగ్గుతూ మళ్లీ తీవ్రమవుతుంది. ఈ సమయంలో ఎవరన్నా మాట్లాడితే చికాకుగా ఉంటుంది. ఇలాంటి సమస్యతో బాధపడే వారికి మెగ్నీషియం అద్భుతమైన ఔషధంగా పేర్కొంటున్నారు. ఈ ఖనిజం లోపం న్యూరోట్రాన్స్మిటర్లపై ప్రభావం చూపి, తలనొప్పి మరియు బలహీనతకు దారితీస్తుంది. అధిక ఒత్తిడితో మెగ్నీషియం మూత్రం ద్వారా బయటకు వెళ్తుంది. మెగ్నీషియం స్థాయి తగ్గితే మరింత ఒత్తిడి, ఆందోళన పెరుగుతాయని వైద్యులు పేర్కొంటున్నారు.

**ప్రీమెన్స్ట్రల్ సిండ్రోమ్..**


మెగ్నీషియం ప్రీమెన్స్ట్రల్ సిండ్రోమ్ లక్షణాలను తగ్గిస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. దీనికి అదనంగా, రొమ్ము మృధుత్వం, మూడ్, బ్లోటింగ్ను నిరోధించడం, నయం చేయడానికి ఈ ఖనిజం ఎంతో ఉపకరిస్తుంది.

**ఆందోళనను తగ్గిస్తుంది..**

మెగ్నీషియం లోపంతో ఆందోళన, ఒత్తిడితో బాధపడుతుంటున్నారు. మెగ్నీషియం లోపాలతో బాధపడని వ్యక్తులు సాధారణంగా తక్కువ ఒత్తిడిలో ఉన్నట్లు పలు అధ్యయనాల్లో తేలింది. ఎందుకంటే మెగ్నీషియం మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే మెగ్నీషియం ఒత్తిడితో కూడిన మలబద్ధకాన్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది.

## నీటిలో నానబెట్టిన ఖర్జూరాలను ఉదయాన్నే పరగడుపునే తినండి..

# ఎన్నో లాభాలు కలుగుతాయి..!



ఖర్జూరాలను మనం ఎంతో ఇష్టంగా తింటాము. వీటిని పలు రకాల తీపి వంటకాల్లోనూ వేస్తుంటారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని దేశాల ప్రజలకు ఖర్జూరాలు అందుబాటులో ఉంటాయి. అయితే ఆసియా దేశాలకు చెందిన వారు వీటిని ఎక్కువగా తింటారు. ఖర్జూరాలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే కొందరికి ఖర్జూరాలను నేరుగా తింటే సరిగ్గా జీర్ణం కావు. కనుక అలాంటి వారు ఖర్జూరాలను నానబెట్టి తింటే ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఖర్జూరాలను నేరుగా తినడం కంటే నానబెట్టి తింటే ఎక్కువ లాభం ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఖర్జూరాలను 3 లేదా 4 తీసుకుని రాత్రి పూట నీటిలో నానబెట్టాలి. వాటిని మరుసటి రోజు ఉదయం పరగడుపునే తినాలి. ఇలా రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

**శక్తి స్థాయిలకు..**

ఖర్జూరాల్లో గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సూక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు అధికంగా ఉంటాయి. కనుక ఉదయం వీటిని తింటే శరీరానికి తక్షణమే శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. రోజంతా శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. నీరసం, అలసట ఉండవు. బద్దకం పోతుంది. ఖర్జూరాలను తినడం వల్ల వాటిల్లో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది. నానబెట్టిన ఖర్జూరాలు ప్రీబయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అంటే వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా చేస్తుంది. ఖర్జూరాలలో ఐరన్ అధిక మొత్తంలో ఉంటుంది. కనుక వీటిని రోజూ తింటే శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. రక్తహీనత సమస్య ఉన్నవారికి నానబెట్టిన ఖర్జూరాలు ఎంతో మేలు చేస్తాయి.

**కొలెస్ట్రాల్ సమస్యకు..**

ఖర్జూరాలలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. గుండె పనితీరు మెరుగు పడేలా చేస్తుంది. ఖర్జూరాలను తినడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఖర్జూరాల్లో అధిక మొత్తంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఖర్జూరాల్లోని సహజసిద్ధమైన చక్కెరలు మెదడుకు కావల్సిన శక్తిని అందిస్తాయి. దీని వల్ల మెదడు చురుగ్గా ఉంటుంది. యాక్టివ్గా పనిచేస్తారు. ఆలోచనా సామర్థ్యం పెరుగుతుంది. చాలా త్వరగా అద్భుతమైన నిర్ణయాలు తీసుకునే శక్తి లభిస్తుంది. ఖర్జూరాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడు కణాలు ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా చూస్తాయి. దీని వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది.

**ఎముకల ఆరోగ్యానికి..**

ఖర్జూరాల్లో ఎముకల ఆరోగ్యానికి అవసరం అయిన క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. కనుక ఖర్జూరాలను రోజూ తింటే ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ఖర్జూరాలలో డై యురెటిక్ గుణాలు ఉంటాయి. కనుక నానబెట్టిన ఖర్జూరాలను తింటే లివర్, కిడ్నీలు శుభ్రంగా మారుతాయి. ఆయా అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా నానబెట్టిన ఖర్జూరాలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# చిన్న ఉల్లిపాయలను నేరుగా తినవచ్చా..?

## వీటితో అసలు ఎలాంటి లాభాలు కలుగుతాయి..?

ఉల్లిపాయలను మనం రోజువారి ఆహారంలో ఉపయోగిస్తూనే ఉంటాం. వీటిని పలు రకాల కూరలు లేదా వంటకాల్లో వేస్తుంటారు. వీటిని నేరుగా పచ్చిగా కూడా తినవచ్చు. ఉల్లిపాయల వల్ల కూరలకు చక్కని రుచి వస్తుంది. కూరలు ఘాటుగా కూడా ఉంటాయి. కారం చాలలేదు అనుకునేవారు కూరలతో ఉల్లిపాయలను కూడా అలాగే నేరుగా తింటుంటారు. అయితే ఉల్లిపాయల్లో అనేక రకాలు ఉంటాయి. వాటిల్లో చిన్న ఉల్లిపాయలు కూడా ఒకటి. వీటినే షాలోట్స్ లేదా పెరల్ ఆనియన్స్ అని కూడా పిలుస్తారు. చిన్న ఉల్లిపాయల్లోనూ పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. చిన్న ఉల్లిపాయలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక పోషకాలను పొందడంతోపాటు పలు వ్యాధులు కూడా నయమవుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**హార్ట్ ఎటాక్ రాకుండా..**

చిన్న ఉల్లిపాయల్లో ఫ్లేవనాయిడ్స్ అని పిలవబడే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లతోపాటు సల్ఫర్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ వైరల్, యాంటీ అలర్జిక్ గుణాలను కలిగి ఉంటాయి. చిన్న ఉల్లిపాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీర కణాలను ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి రక్షిస్తాయి. దీంతో తీవ్రమైన వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. చిన్న ఉల్లిపాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి బీపీని నియంత్రిస్తాయి. రక్త నాళాలు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఈ ఉల్లిపాయల్లో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీనివల్ల హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి.



**కీళ్ల నొప్పులు, వాపులకు..**

చిన్న ఉల్లిపాయల్లో ఉండే క్వర్సెటిన్ అనే సమ్మేళనం శక్తివంతమైన యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఈ ఉల్లిపాయలను తింటే శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. చిన్న ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. ఈ ఉల్లిపాయల్లో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాలు, సల్ఫర్ సమ్మేళనాలు ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి. దీంతో రోగాల నుంచి త్వరగా బయట పడవచ్చు. చిన్న ఉల్లిపాయల్లో అల్లియం అనే సమ్మేళనం అధికంగా ఉంటుంది. ఇది యాంటీ క్యాన్సర్ గుణాలను కలిగి ఉంటుందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. అందువల్ల ఈ ఉల్లిపాయలను తింటే క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా జీర్ణాశయ, పెద్దపేగు క్యాన్సర్లు రాకుండా నివారించవచ్చు.

**నేరుగా తినవచ్చా..?**

చిన్న ఉల్లిపాయల్లో ఉండే క్వర్సెటిన్ సహా ఇతర సమ్మేళనాల వల్ల శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. అలాగే శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. దీంతో టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. చిన్న ఉల్లిపాయల్లో స్వల్ప మొత్తంలో మాంగనీస్ ఉంటుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయం చేస్తుంది. ఈ ఉల్లిపాయల్లో ఉండే పొటాషియం వల్ల ఎముకల సాంద్రత పెరిగి ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. అయితే సాధారణ ఉల్లిపాయల కన్నా చిన్న ఉల్లిపాయలు కాస్త ఘాటు తక్కువగా ఉంటాయి. కనుక వీటిని నేరుగా తినవచ్చు. అదే ఉడకబెడితే మరింత తియ్యగా మారుతాయి. కానీ పోషకాల శాతం తగ్గుతుంది. కనుక చిన్న ఉల్లిపాయలను నేరుగా తింటేనే అధిక మొత్తంలో లాభాలు కలుగుతాయి. ఇలా వీటిని తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



## పులుపుగా ఉంటుందని చింతపండును

# పక్కన పెడుతున్నారా..?

**ఇది అందించే లాభాలు తెలిస్తే వెంటనే తింటారు..!**

చింతపండును మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. దీంతో చారు, పులుసు, రసం, పులిహోర వంటి వంటకాలను చేస్తుంటారు. పప్పులోనూ చింత పండు తప్పనిసరి. చింత పండు పడకపోతే కూరలకు లేదా వంటకాలకు రుచి రాదు. అయితే చింత పండు పులుపు కాబట్టి దీన్ని తినకూడదని అనుకుంటారు. కానీ ఇందులో నిజం లేదు. ఎందుకంటే చింతపండు ఎంత పులుపు అయినప్పటికీ దీన్ని మోతాదులో తింటే దీంతో ఆరోగ్యకరమైన ప్రయోజనాలనే పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. చింత పండు మనకు అనేక లాభాలను అందిస్తుందని వారు అంటున్నారు. చింత పండులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్ ఇందులో అధిక మొత్తంలో లభిస్తాయి. పాలిఫినాల్స్, టార్టారిక్ యాసిడ్ కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది.

**కొలెస్ట్రాల్ సమస్యకు..**

చింత పండు సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక చింతపండును తింటే జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. తీవ్రమైన మలబద్ధకం ఉన్నవారు చింత పండును తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. అయితే విరేచనాలు అవుతున్నవారు మాత్రం దీన్ని తినకూడదు. చింతపండులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. చింతపండులో ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు రక్తనాళాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**బరువు తగ్గేందుకు..**

చింతపండులో హైడ్రాక్సి సిట్రిక్ యాసిడ్ (హెచ్‌సీఏ) అధికంగా ఉంటుంది. ఇది బరువును తగ్గించే గుణాలను కలిగి ఉంటుంది. కనుక చింత పండును తింటే శరీరంలో కొవ్వు నిల్వ అవకుండా చూసుకోవచ్చు. దీని వల్ల బరువు తగ్గుతారు. చింతపండులో ఉండే ఫైబర్ కారణంగా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. చింతపండులో బయో యాక్టివ్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. దీని వల్ల శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. చింతపండును ఉపయోగించడం వల్ల కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. లివర్ ఆరోగ్యానికి కూడా చింత పండు ఎంతగానో మేలు చేస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం చింత పండులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు లివర్ కణాలను ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయి. దీంతో లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. లివర్ పనితీరు మెరుగు పడుతుంది.

**ఎంత తినాలి..?**

చింత పండును తినడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. చింత పండులో అనేక విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. అనేక రకాల వి విటమిన్లతోపాటు విటమిన్ సి, మెగ్నిషియం, ఐరన్, పొటాషియం, ఫాస్ఫరస్ వంటి మినరల్స్ అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి మనల్ని రోగాల నుంచి రక్షిస్తాయి. అయితే చింత పండు ఆరోగ్యకరమే అయినప్పటికీ దీన్ని మోతాదులోనే తినాల్సి ఉంటుంది. అధికంగా తింటే విరేచనాలు అయ్యే ప్రమాదం ఉంటుంది. చింత పండును రోజుకు అర టీస్పూన్ మోతాదులో తినవచ్చు. అంతకు మించి తినకూడదు. ఇలా జాగ్రత్తలను పాటిస్తూ చింత పండును తింటే ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు.

# సూపర్-4లో భారత్‌కు భారీ ముప్పు





ఆసియా కప్ 2025లో భాగంగా మరోసారి భారత్-పాక్ పోరుకు రంగం సిద్ధమైంది. సెప్టెంబర్ 21న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఇరు జట్లు సూపర్-4 తొలి మ్యాచ్‌లో తలపడనున్నాయి. గత గ్రూప్ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌ను ఓడించినప్పటికీ.. సూపర్-4లో టీమిండియా అప్రమత్తంగా ఉండటానికి 5 ముఖ్య కారణాలు ఉన్నాయి.పాకిస్థాన్ క్రికెట్ ప్రపంచంలోనే అత్యంత అంచనాకు అందని జట్టుగా పరిగణిస్తారు. వారు గెలిచే మ్యాచ్‌లను కూడా ఊహించని విధంగా కోల్పోతారు. అదే విధంగా ఓడిపోయే మ్యాచ్‌లను కూడా గెలిచేస్తారు. ఇటీవల కాలంలో ఫామ్ సరిగ్గా లేకపోయినా.. ఒకే మ్యాచ్‌లో జట్టు మొత్తం తమ ఆటతీరును మార్చేసి ప్రమాదకరంగా మారే సత్తా వారికుంది. పాక్ జట్టును తక్కువగా అంచనా వేయడానికి వీల్లేదు.ఏ జట్టు అయినా ఎక్కువ కాలం మంచి ఫామ్ లో ఉన్నప్పుడు.. అప్పుడప్పుడు ఓ చెత్త మ్యాచ్ ఆడే అవకాశం ఉంటుంది. 2023 ప్రపంచ కప్ ఫైనల్లో భారత జట్టుకు ఇదే జరిగింది. టీమిండియా టీ20 ఫార్మాట్లో చాలా కాలంగా అద్భుతంగా రాణిస్తోంది. ఒకవేళ పాకిస్థాన్‌తో జరిగే కీలకమైన మ్యాచ్‌లో ఇలాంటి ప్రదర్శన ఎదురైతే.. అది భారత్‌కు ఇబ్బందికరంగా మారుతుంది. గత 7 మ్యాచ్‌లలో పాకిస్థాన్ పై భారత్ ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు.పాకిస్థాన్ జట్టుకు దుబాయ్ స్టేడియంలో ఆడిన అనుభవం చాలా ఎక్కువ. ప్రపంచ కప్ చరిత్రలో భారత్ కు పాకిస్థాన్ చేతిలో ఒక్కసారి మాత్రమే ఓటమి ఎదురైంది. అది కూడా దుబాయ్ స్టేడియంలోనే కావడం గమనార్హం. పాకిస్థాన్ ఈ మైదానంలో 35 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఇతర ఏ జట్టు కూడా 15 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేదు. ఈ మైదానంపై ఉన్న అవగాహన వారికి ఒక అదనపు బలంగా పనిచేస్తుంది.గ్రూప్ మ్యాచ్‌లో భారత జట్టు చేతిలో పాకిస్థాన్ అవమానాన్ని ఎదుర్కొంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడం, ఆ తర్వాత ఏకపక్షంగా ఓడిపోవడం, మ్యాచ్ తర్వాత కూడా కరచాలనం చేయకపోవడం వంటి ఘటనలు పాకిస్థాన్ ఆటగాళ్లలో ప్రతీకార జ్వాలలను రగిలించాయి. దీనికి తోడు రిఫరీని తొలగించాలనే వారి డిమాండ్ కూడా తిరస్కరించబడింది. ఐసీసీ కూడా వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఇవన్నీ కలిసి పాకిస్థాన్‌కు మరింత కసిని పెంచుతాయి. 2022లో టీ20 ఫార్మాట్లో జరిగిన ఆసియా కప్‌లో కూడా ఇదే యూఏఈలో భారత్ పాకిస్థాన్‌పై గ్రూప్ మ్యాచ్‌లో విజయం సాధించింది. కానీ ఆ తర్వాత సూపర్-4లో పాకిస్థాన్ టీమిండియాను ఓడించింది. ఆ మ్యాచ్ కూడా ఇదే మైదానంలో జరిగింది. అదే చరిత్ర పునరావృతం కాకుండా చూసుకోవడం భారత జట్టుకు చాలా అవసరం. గతంలో ఎదురైన ఓటమిని భారత్ దృష్టిలో పెట్టుకుని మరింత జాగ్రత్తగా ఆడాలి.

## పాకిస్థాన్‌తో మాకు పోటీనే లేదు

### టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మరోసారి పాకిస్థాన్ జట్టు గాలి తీసేసాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా గత ఆదివారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో పాక్‌ను చిత్తు చేసిన టీమిండియా ఏకపక్ష విజయాన్ని కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ అనంతరం పాక్ ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇవ్వకుండా భారత్ తమ నిరసనను తెలియజేసింది.అంతేకాకుండా ఈ విజయాన్ని భారత సాయుధ బలగాలకు అంకితమిస్తున్నట్లు కెప్టెన్ సూర్య ప్రకటించాడు. పహల్గామ్ ఉగ్రదాడి బాధితులకు కూడా అండగా ఉంటామని చెబుతూ వారికి సంఘీభావం తెలియజేశాడు. దేశం కంటే క్రీడాస్ఫూర్తి తమకు ఎక్కువ కాదని స్పష్టం చేశాడు.శుక్రవారం ఒమన్‌తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న సూర్యకుమార్ యాదవ్‌ను పాకిస్థాన్‌తో ఆదివారం(సెప్టెంబర్ 21) జరగనున్న సూపర్ 4 మ్యాచ్ గురించి ప్రశ్నించగా.. తనదైనశైలిలో బదులిచ్చాడు. పాకిస్థాన్‌తో తమకు పోటీనే లేదని, అభిమానులను అలరించే ప్రయత్నం చేస్తామని చెప్పాడు. ఈ మ్యాచ్ గురించి ఎక్కువగా ఆలోచించకుండా హాయిగా నిద్రపోతామని తెలిపాడు.'మేం పోటీ గురించి మాట్లాడుతాం. మీరు ఏ పోటీ గురించి అడుగుతున్నారో నాకు తెలియదు. మైదానంలోకి వెళ్లిన తర్వాత స్టేడియం నిండిపోయిందనే విషయాన్ని గ్రహిస్తాను. నా జట్టులోని ప్రతీ ఒక్కరికి అభిమానులను అలరించే సమయం ఆసన్నమైందని చెబుతాను. చాలా మంది మ్యాచ్ చూడటానికి వచ్చారు. కాబట్టి వారిని మనం అలరించాలి. మనం మంచి క్రికెట్ ఆడుదామంటాను. ఇంతకు మించి ఏ విషయం గురించి ఎక్కువగా ఆలోచించం.'అని సూర్యకుమార్ యాదవ్ పేర్కొన్నాడు.పాకిస్థాన్ మ్యాచ్ నేపథ్యంలో బయటి నుంచి వచ్చే ఒత్తిడిని ఎలా తట్టుకుంటారని ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా.. సూర్య తనదైన శైలిలో బదులిచ్చాడు. మొబైల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి హాయిగా నిద్రపోతే ఎలాంటి ఒత్తిడి ఉండదన్నాడు. అయితే ఇది చెప్పినంత సులువు కాదని తెలిపాడు. 'ఏం చేస్తాం.. గదిలోకి వెళ్లి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పడుకోవాలి. అదే ఉత్తమ మార్గం. కానీ ఇది చెప్పినంత సులువు కాదు. ఎందుకంటే మిమ్మల్ని చాలా మంది స్నేహితులు కలుస్తారు. డిన్నర్ కోసం బయటకు వెళ్తారు. మ్యాచ్‌కు సంబంధించిన విషయాలు మాట్లాడే ఆటగాళ్లు కూడా చుట్టూనే ఉంటారు.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.

## ఇర్ఫాన్ పఠాన్, అఫ్రిదీల మధ్య మాటల యుద్ధం




పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిదీ తరచూ కాంట్రవర్సీలతో వార్తల్లో నిలుస్తుంటాడు. కొంతకాలంగా టీమ్ఇండియా మాజీ ఆటగాడు ఇర్ఫాన్ పఠాన్?- అఫ్రిదీకి మాటల యుద్ధం నడుస్తోంది. తాజాగా మరోసారి అఫ్రిదీ అలాంటి కామెంట్స్ చేశాడు. గతనెల ఇర్ఫాన్ పఠాన్ ఓ స్పోర్ట్స్ ఛానెల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్థాన్ పర్యటనలో అఫ్రిదీతో జరిగిన ఓ సంఘటన గురించి చెప్పాడు. అయితే అప్పుడు ఇర్ఫాన్ చెప్పింది అంతా అబద్ధమేనని అఫ్రిదీ విరుచుకుపడ్డాడు. 2006లో పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సందర్భాన్ని ఇర్ఫాన్ ఆ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకున్నాడు. "మేం 2006లో పాకిస్థాన్? పర్యటనకు వెళ్లాం. అప్పుడు వాళ్లు (పాక్ ప్లేయర్లు) కూడా మాతోనే కరాచీ నుంచి లాహోర్‌కు మా ఫ్లైట్‌లోనే వచ్చారు. నేను నా సీట్‌లో కూర్చొని ఉండగా నా దగ్గరకు అప్పుడే అఫ్రిది వచ్చాడు. నా తలపై చేయి వేసి నిమురుతూ. 'బాబు ఎలా ఉన్నావు?' అన్నాడు. నేను వెంటనే 'నువ్వు ఎప్పుడు నాకు తండ్రి అయ్యావు?' అని ప్రశ్నించాను. అఫ్రిది అన్ని పిల్ల చేష్టలు చేస్తారు. అతడు నాకు మిత్రుడు కూడా కాదు. ఆ తర్వాత కొన్ని అసభ్యకర పదాలు కూడా మాట్లాడాడు. నా పక్కనే అఫ్రిది, అబ్దుల్ రజాక్ సీట్లు ఉన్నాయి"అయితే అప్పుడే రజాక్ అక్కడ దొరికే కొన్ని రకాల ఫుడ్ ఐటమ్స్? గురించి నాకు? చెప్పాడు. వెంటనే నేను 'ఇక్కడ ఎక్కడైనా కుక్క మాంసం దొరుకుతుందా?' అని అడిగాను. దీంతో రజాక్, అఫ్రిది ఇద్దరూ షాక్ అయ్యారు. "హే ఇర్ఫాన్, ఎందుకు అలా అడిగావు?' అని రజాక్ అన్నాడు. 'ఏం లేదు లే. అఫ్రిది చాలా సేపటి నుంచి మొరుగుతూనే ఉన్నాడు. అతడు కుక్క మాంసం తిన్నాడేమో అని' నేను రిప్లై ఇచ్చాను. అంతే నా మాటలకు అఫ్రిది సైలెంట్ అయిపోయాడు. ఆ తర్వాత ఎప్పుడు కూడా అఫ్రిది నాతో మాటల యుద్ధానికి దిగలేదు అని ఇర్ఫాన్" అప్పుడు జరిగిన సంఘటనను ఇంటర్వ్యూలో ఇర్ఫాన్ వివరించాడు. నెలకింద ఇర్ఫాన్ మాట్లాడిన ఈ మాటలకు అఫ్రిదీ తాజాగా కౌంటర్ ఇచ్చాడు. అతడిపై ఫైర్ అయ్యాడు. ఎవరైనా వ్యక్తి వెనకాల ఏదైనా మాట్లాడడం ఈజీనే, కానీ ఫేస్ టు ఫేస్ మాట్లాడాలని అన్నాడు. అలాగే తనతో సూటిగా మాట్లాడాలని సవాల్ విసిరాడు. "ఏదైనా సూటిగా మాట్లాడేవాళ్లనే నేను ప్రత్యర్థులుగా భావిస్తాను. ఓ వ్యక్తి గురించి అతడి వెనకాల ఎవరైనా ఏదైనా మాట్లాడుతారు. కానీ, నా ముందు సూటిగా మాట్లాడే వాళ్లనే ఎదుర్కొనేందుకు ఇష్టపడతాను. అప్పుడే అది ఆసక్తిగా ఉంటుంది. అలాంటి వాటికి నేను కూడా గట్టిగానే సమాధానం ఇవ్వగలుగుతాను" అని పాక్?? టీవీ ఛానెల్? డిబేట్?లో అఫ్రిదీ వ్యాఖ్యానించాడు. అలాగే తమ మధ్య అలాంటి సంభాషణ ఏదీ జరగలేదని, రజాక్ కూడా ఇర్ఫాన్ చెప్పినదాన్ని ఖండించాడని అఫ్రిదీ చెప్పాడు.

## గాయపడ్డ భారత ఆల్ రౌండర్ అక్షర్ పటేల్

ఆసియా కప్ 2025లో ఒమన్‌తో జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్‌లో భారత ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ గాయపడ్డాడు. తలకు బలంగా తగిలి మైదానం మధ్యలో నుంచి వెళ్లిపోవాల్సి వచ్చింది. ఒమన్ ఇన్నింగ్స్‌లో క్యాచ్ పట్టేందుకు ప్రయత్నిస్తుండగా పటేల్ గాయపడ్డాడు. మిడ్-ఆఫ్ నుంచి పరిగెత్తి శివం దుబే వేసిన బ్యాక్-ఆఫ్-లెంగ్త్ డెలివరీని క్యాచ్ చేయడానికి ప్రయత్నించాడు. అది హమ్మద్ మీర్జా బ్యాట్ అంచుకు తగిలింది.పటేల్ బంతిని అందుకోగలిగాడు. కానీ, క్యాచ్‌ను మిస్ అయ్యాడు. ఎందుకంటే అది అతని చేతుల నుంచి జారిపోయింది. అతను ఆ ప్రయత్నంలో సమతుల్యతను కోల్పోయాడు. తల నేలపై గట్టిగా తగిలింది. ఆ తర్వాత అతను మైదానం నుంచి వెళ్ళిపోయాడు. భారత జట్టు 21 పరుగుల తేడాతో విజయం సాధించిన తర్వాత, ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్ పటేల్ గాయం గురించి అప్‌డేట్ అందించాడు. మ్యాచ్ తర్వాత పటేల్ బాగానే ఉన్నట్లు అతను చెప్పాడు.మ్యాచ్ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో టి దిలీప్ మాట్లాడుతూ- 'నేను ఇప్పుడే అక్షర్‌ని చూశాను, అతను ఇప్పుడు బాగానే ఉన్నాడు. ఆ గాయం గురించి నేను చెప్పగలిగేది అంతే' అని చెప్పుకొచ్చాడు.ప్రస్తుత టోర్నమెంట్‌లో ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో అక్షర్ పటేల్ తొలిసారి బ్యాటింగ్ చేసి 13 బంతుల్లో మూడు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 26 పరుగులు చేశాడు. అతను ఒకే ఒక ఓవర్ వేసి నాలుగు పరుగులు ఇచ్చాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ ఎనిమిది ఓవర్లలో 188 పరుగులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా, ఒమన్ బలమైన సవాలు విసిరింది. కానీ, లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 164 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ మ్యాచ్‌తో, ఆసియా కప్ 2025 గ్రూప్ దశ ముగిసింది. సూపర్ ఫోర్ మ్యాచ్‌లు శనివారం ప్రారంభమవుతాయి. భారత్ ఆదివారం పాకిస్తాన్‌తో తన మొదటి సూపర్ ఫోర్ మ్యాచ్ ఆడనుంది.




## వంద వికెట్ల క్లబ్బులో అర్షదీప్

భారత పేసర్ అర్షదీప్ సింగ్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. భారత్ తరపున వంద టీ20 అంతర్జాతీయ వికెట్లు తీసిన తొలి బౌలర్ గా నిలిచాడు.శుక్రవారం అబుధాబిలో ఒమన్ తో జరిగిన మ్యాచ్ లో తన ఈ ఘనత సాధించాడు. కేవలం 64వ మ్యాచ్ లోనే ఈ మైలురాయిని చేరుకున్న అర్షదీప్.. అత్యంత వేగవంతంగా ఈ మార్కును చేరుకున్న తొలి పేసర్ గా రికార్డులకెక్కాడు. అతనికంటే ముందు అత్యంత వేగంగా రషీద్ ఖాన్ (ఆఫ్ఘనిస్తాన్), వనిందు హసరంగా (శ్రీలంక) మాత్రమే ఈ మైలురాయిని చేరుకున్నారు. వీరిద్దరూ స్పిన్నర్లు కావడం విశేషం. ఒమన్ బ్యాటర్ వినాయక్ శుక్లాను ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో ఔట్ చేసి, ఈ మైలురాయిని అర్షదీప్ చేరుకోవడం విశేషం. నిజానికి ఈ ఏడాది ప్రథమార్థంలోనే 99 వికెట్ల మైలురాయిని చేరుకున్న అర్షదీప్.. వందో వికెట్ ను చేరడానికి సుదీర్ఘకాలం వెయిట్ చేశాడు. ఫిబ్రవరిలో ముగిసిన ఇంగ్లాండ్ తో టీ20 సిరీస్ తర్వాత భారత్.. మళ్లీ టీ20 మ్యాచ్ లు ఆడకపోవడమే దీనికి కారణం. ఈ సిరీస్ ముగిశాక, ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్, ఆ తర్వాత ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ, ఐపీఎల్, ఇంగ్లాండ్ లో భారత పర్యటన తదితర కారణాలతో ఇండియా పొట్టి ఫార్మాట్ లో ఆడలేదు. ఇటీవల ప్రారంభమైన ఆసియాకప్ తోనే తిరిగి పొట్టి ఫార్మాట్ ను భారత్ మొదలు పెట్టింది. అయితే పాకిస్తాన్, యూఏఈలతో జరిగిన మ్యాచ్ లో అర్షదీప్ కు తుదిజట్టులో అవకాశం రాకపోవడంతో, తను ఒమన్ తో మ్యాచ్ వరకు వెయిట్ చేయాల్సి వచ్చింది. నిజానికి వంద వికెట్ల క్లబ్బులో అర్షదీప్ కంటే ముందు ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా లేదా స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా చేరతాడని ఒక దశలో అనిపించింది. ఒమన్ తో మ్యాచ్ కు ముందు పాండ్యా ఖాతాలో 95 వికెట్లు ఉండగా, బుమ్రా ఖాతాలో 92 వికెట్లు ఉన్నాయి. అయితే వీరిద్దరూ ఈ ఫార్మాట్లో రెగ్యులర్ గా ఆడుతుండటం, అర్షదీప్ బెంచ్ కే పరిమితం కావడంతో వంద వికెట్ల క్లబ్బులో తను చేరడంపై సందేహాలు నెలకొన్నాయి. ఏదేమైనా ఒమన్ తో మ్యాచ్ లో తను ఈ అనిశ్చితికి తెరదించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే ఒమన్ పై ఇండియా చెమటోడ్చి నెగ్గింది. అంతకుముందు అబుధాబి వేదికగా శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 188 పరుగులు చేసింది. వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ స్టన్నింగ్ ఫిఫ్టీ (45 బంతుల్లో 56, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అనంతరం ఛేజింగ్ లో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చిన ఒమన్.. ఓవర్లన్నీ ఆడి 4 వికెట్లకు 167 పరుగులు మాత్రమే చేసి, ఓడిపోయింది.

## పాండ్యా వండర్‌ఫుల్ క్యాచ్



ఆసియా కప్ 2025లో టీమిండియా వరుసగా మూడో విజయం సాధించింది. పసికూన ఒమన్‌పై 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్ విపరీతమైన ప్రయోగాలు చేయడంతో కాస్త ఉత్కంఠభరిత పోరుగా మారింది. బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌లో అందరికి ప్రాక్టీస్ లభించేలా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్లాన్ చేశాడు. మొదట తాను బ్యాటింగ్ కు రాకుండా ఇతర బ్యాట్స్‌మెన్లకు అవకాశం ఇవ్వగా.. ఆ తరువాత బౌలింగ్‌లో ఏకంగా ఎనిమిది మందితో బౌలింగ్ చేయించాడు. ఒమన్ ఈ మ్యాచ్‌లో ఓడిపోయినా.. అందరీ హృదయాలను గెలుచుకుంది. బౌలింగ్‌లో భారత్‌ను తక్కువ స్కోరుకే కట్టడి చేసి.. బ్యాటింగ్‌లోనూ మెరుగ్గా ఆడింది. టీమిండియా బౌలర్లకు పెద్దగా వికెట్లు ఇవ్వలేదు. ఇద్దరు బ్యాట్స్‌మెన్లు అర్ధసెంచరీలతో మెరిశారు. ఒకదశలో ఒమన్ సంచలనం సృష్టించేలా కనిపించింది. అయితే హార్దిక్ పాండ్యా అద్భుతమైన క్యాచ్ పట్టడంతో మ్యాచ్ టర్న్ అయింది. 188 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఒమన్ ఓపెనర్లు శుభారంభం అందించారు. కెప్టెన్ జతీందర్ సింగ్ (32), అమీర్ కలీమ్ తొలి వికెట్‌కు 56 పరుగులు జోడించారు. కలీమ్ 46 బంతుల్లో ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 64 పరుగులు చేశాడు. వన్ డౌన్ బ్యాట్స్‌మెన్ హమ్మద్ మీర్జా (51) కూడా భారత బౌలర్లను ఇబ్బంది పెట్టాడు. ఇక చివర్లో కాస్త హైడ్రామా నెలకొనగా.. పాండ్యా మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. ఒమన్ జట్టుకు 14 బంతుల్లో 40 పరుగులు అవసరం కాగా.. కలీమ్ దూకుడు మీదున్నాడు. హర్షిత్ రాణా వేసిన బంతిని భారీ షాట్ ఆడాడు. బౌండరీ లైన్ వద్ద హార్దిక్ పాండ్యా చాలా దూరం పరిగెత్తి గాలిలో ఒంటిచెత్తో సూపర్ అందుకున్నాడు. ఈ క్యాచ్‌తో ఒమన్ గెలుపు ఆశలు ఆవిరి అయ్యాయి. మ్యాచ్ పూర్తిగా భారత్ చేతుల్లోకి వచ్చేసింది. పాండ్యా అందుకున్న క్యాచ్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇక టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ కేవలం 15 బంతుల్లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 38 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్ 5 పరుగులకే ఔట్ అయ్యాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్ కు వచ్చిన సంజు సామ్సన్.. అంది వచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకున్నాడు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో 56 పరుగులు చేశాడు. పాండ్యా (1) రనౌట్ అవ్వగా.. అక్షర్ పటేల్ (26), తిలక్ వర్మ (29) రాణించారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ కు దిగలేదు. ఒమన్ బౌలర్లలో షా ఫైసల్, జితెన్ రామానంది, ఆమిర్ కలీం తలా రెండు వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు సంజూ శాంసన్‌కు దక్కింది. ఈ విజయంతో భారత్ టేబుల్ టాపర్‌గా సూపర్-4లో ప్రవేశించింది. ఆదివారం పాకిస్థాన్‌తో తలపడనుంది.









# ఆస్కార్ రేసులో పలు తెలుగు చిత్రాలు

ప్రపంచ వ్యాప్తంగా ఆస్కార్ అవార్డులకు ఉండే క్రేజ్ ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సినిమా రంగం, కళా రంగంలో ఉన్న ప్రతీ ఒక్కరూ ఆస్కార్ తాకాలనే కోరిక ఉంటారు. కానీ ఆస్కార్ దక్కడం అంటే మామూలు విషయం కాదు. ఇక మన దేశం నుంచి ప్రతీ ఏడాది ఆస్కార్ కోసం చాలానే చిత్రాలు పోటీ- పడుతుంటాయి. కానీ అది అంత సులభం కాదు. అయితే.. ఆస్కార్ రేసులో తెలుగు చిత్రాలు పోటీ-పడనున్నాయి. తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి సంక్రాంతికి వస్తున్నాం, కన్నప్ప, పుష్ప 2, గాంధీ తాత చెట్టు-, కుబేర సినిమాలు ఆస్కార్‌కి ఎంపికయ్యాయి. 2025 ఆస్కార్ అవార్డులకు భారత్ తరపున అధికారిక నామినేషన్ పొందాయి. ఇప్పటికే ఈ చిత్రాలు భారీ రికార్డులు సాధించాయి. ఎఫ్ 2,ఎఫ్ 3 వంటి సూపర్ హిట్స్ తర్వాత విక్టరీ వెంకటేశ్, అనిల్ రావిపూడి కాంబినేషన్ లో తెరకెక్కిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. పక్కా ఫ్యామిలీ ఎంటర్ -టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. వెంకటేశ్, ఐశ్వర్య, మీనాక్షిల నటనతో పాటు- బుల్లిరాజు కామెడీ ఈ సినిమాకు హైలెట్ గా నిలిచింది. దీంతో సంక్రాంతికి వస్తున్నాం సినిమా రూ. 300 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. అల్లు అర్జున్ హీరోగా భారీ అంచనాలతో రూపొందించిన పుష్ప సెకండ్ పార్ట్ సినిమా గత ఏడాది డిసెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. పుష్ప ది రూల్ పేరుతో ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. పుష్ప ది రైజ్ రిలీజ్ అయినప్పుడే సెకండ్ పార్ట్ పుష్ప ది రూల్ ఉంటుందని ప్రకటించారు. అలా ప్రకటించిన దాదాపు మూడేళ్ల తర్వాత ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. సుకుమార్ దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ సినిమా మంచి టాక్ తెచ్చుకోవడమే కాదు కలెక్షన్స్ కూడా ఒక రేంజ్ లో తెచ్చుకుంది. అయితే సినిమా రిలీజ్ అయిన నెల తరువాత మరో 20 నిమిషాల నిడివి పెంచుతూ సినిమా యూనిట్ మరొక వర్షన్ రీలోడేడ్ అంటూ రిలీజ్ చేసింది. ఇది ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.

# ఓజీలో పవర్‌ఫుల్ రోల్‌లో శ్రియారెడ్డి

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న పాన్ ఇండియా గ్యాంగ్ స్టర్ డ్రామా ఓజీ. సుజిత్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీలో శ్రియారెడ్డి వన్ ఆఫ్ ది కీ రోల్ పోషిస్తుండగా.. డైరెక్టర్ సుజిత్ ఈ భామ కోసం ఎలాంటి పాత్రను రెడీ చేశాడోనని ఇప్పటికే మూవీ లవర్స్ తెగ చర్చించుకుంటున్నారు. అభిమానుల క్యూరియాసిటీ-కి తెరదించుతూ శ్రియా రెడ్డి రోల్‌పై క్లారిటీ- ఇచ్చేశారు మేకర్స్. తాజాగా ఓజీ నుంచి శ్రియా రెడ్డి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను షేర్ చేశారు. ఓజీలో ఈ బ్యూటీ- గీత పాత్రలో కనిపించనుండగా.. చీరకట్టు-లో ఉన్న శ్రియారెడ్డి కోపంతో తుపాకి ఎక్కుపెట్టడం చూడొచ్చు. ఇంతకీ గీత తుపాకి ఎవరిపైకి ఎక్కుపెట్టిందనేది సస్పెన్స్ నెలకొంది. ఈ విషయంపై క్లారిటీ- రావాలంటే మరో 5 రోజుల దాకా వెయిట్ చేయాల్సిందే.ఓజీతో బాలీవుడ్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీ టాలీవుడ్ డెబ్యూ ఇస్తున్నాడు. ఇటీవలే ఓజీ నుంచి అర్జున్ దాస్ క్యారెక్టర్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు మేకర్స్. బాక్సింగ్ ప్రిపరేషన్‌లో ఉన్న అర్జున్ దాస్ ఇం-టె-న్స్ పోస్టర్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా తెలుగుతోపాటు- పలు భారతీయ భాషల్లో విడుదల కానుంది. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# గ్లామర్ తో కట్టిపడేస్తున్న దిశాపటాని..

దిశా పటానీ.. నటనతోనే కాదు గ్లామర్ తో కూడా కట్టిపడేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. పూరీ జగన్నాథ్ హీరోగా మెగా ప్రిన్స్ హీరో వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన లోఫర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను తొలిసారి పలకరించింది. మొదటి సినిమాతోనే తన అమాయకత్వంతో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ చిన్నది. ఇందులో తన నటనతో అబ్బురపరిచిన ఈమె.. ఆ తర్వాత హిందీలో పలు ప్రాజెక్టులలో అవకాశాలు అందుకొని అక్కడ సత్తా చాటుతూ దూసుకుపోతోంది. ఇదిలా ఉండగా ఈ మధ్యకాలంలో 'స్త్రీ 2' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి ఊహించని కలెక్షన్స్ ను సొంతం చేసుకుంది. అంతేకాదు ఈ సినిమా కలెక్షన్స్ తో అటు బాలీవుడ్ పరిశ్రమ కూడా ఊపిరి పీల్చుకుంది అనడంలో సందేహం లేదు. లేడీ ఓరియెంటెడ్ మూవీగా వచ్చి సంచలనం సృష్టించి.. తన ఖాతాలో ఒక బ్లాక్ బాస్టర్ విజయాన్ని వేసుకున్న దిశాపటానీ ఇప్పుడు 'స్త్రీ 3' అనే మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. అలా ఒకవైపు తన సినిమా షూటింగ్లో బిజీగా ఉంటూనే.. మరొకవైపు ఇలా అభిమానులను ఆకట్టుకుంటూ మరింత వైరల్ గా మారింది అని చెప్పవచ్చు. తాజాగా అభిమానులను ఆకట్టుకోవడానికి వైట్ కలర్ ఫ్రాక్ ధరించి అందాలతో ఉక్కిరిబిక్కిరి చేసింది. ముఖ్యంగా ఎద అందాలను చూపిస్తూ.. కొంటె చూపులతో కుర్రకారును మాయ చేస్తోంది. అంతేకాదు ఈ ఫోటోలకు ఆమె ఇచ్చిన ఫోజులు కూడా అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి అనడంలో సందేహం లేదు. అంతలా తన గ్లామర్ తో కట్టిపడేస్తోంది దిశా పటానీ.





# దసరా కల్లా నేషనల్ క్రష్ ఎంట్రీ పై క్లారిటీ!

బాలీవుడ్ హిట్ ఫ్రాంచైజీ %-%క్రిష్%-% నుంచి 'క్రిష్ 4'కి సన్నాహకాలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈసారి హృతిక్ రోషన్ నటించడంతో పాటు దర్శకత్వ బాధ్యతలు కూడా తీసుకుంటున్నారు. దీంతో సినిమా మరింత ప్రతిష్టాత్మ కంగా మారింది. హృతిక్ మేకింగ్..టేకింగ్ ఎలా ఉంటుంది? అన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ ప్రాజెక్ట్ కి సంబంధించి ప్రతీ పని హృతిక్ దగ్గరుండి చూసుకుంటున్నాడు. స్క్రిప్ట్ సిద్ధం చేయడం దగ్గర నుంచి ఇతర ప్రీ ప్రొడక్షన్ పనులన్ని తన కను సన్నలోనే జరుగుతున్నాయి. ఈ విషయంలో డాడ్ రాకేష్ రోషన్ నిర్మాతగా వెనుకుండి తాను తనయుడికి అందించాల్సినవన్నీ అందించడమే. తనయుడు కెప్టెన్ అవుతోన్న చిత్రం కావడంతో తండ్రి కూడా అంతే సంతోషంగా ఉన్నారు. తనయుడిగా నటనకే పరిమితమవ్వకుండా డాడీ బాధ్యతలు కూడా హృతిక్ తీసుకోవడంతో తనయుడిని చూసి మురిసిపోతున్నారు. ఈ నేపథ్యంలో సినిమా గురించి ప్రపంచమే గొప్ప గా మాట్లాడుకునే స్థాయిలో ఉండాలంటే? తన నిర్మాణ సంస్థతో పాటు భారీ నిర్మాణ సంస్థలు కూడా సినిమాలో భాగం అవ్వొచ్చు అంటూ పబ్లిక్ గా ప్రకటించారు. దీంతో పెద్ద పెద్ద కార్పోరేట్ సంస్థలు కూడా రంగంలోకి దిగుతున్నాయి. బాలీవుడ్ సంస్థలకు పోటీగా పెట్టుబడి పెట్టడానికి రెడీ అవుతున్నాయి. ఈ సినిమాలో హీరోయిన్ గా నేషనల్ క్రష్ రష్మికా మందన్నా నటిస్తోందని ప్రచారం కొన్ని రోజులుగా వైరల్ అవుతోన్న నసంగతి తెలిసిందే. బాలీవుడ్ లో ఎంతో మంది హీరోయిన్లు ఉన్నా రష్మికని ఏరికోరి మరీ తీసుకుంటు న్నారే ప్రచారం ఠారెత్తిపోతుంది. పాన్ ఇండియాలో అమ్మడికి ఉన్న ఇమేజ్ కారణంగానే ఇంత పెద్ద ప్రాజెక్ట్ లో భాతగమవుతుందనే వార్త దావానాలా వ్యాపించింది. మరి ఇందులో నిజమెంత? అంటే ఇప్పటికే నిర్మాణ వర్గాలు ఆమెని అప్రోచ్ అవ్వడం...సానుకూలంగా స్పందించడం జరిగిందని వస్తోంది అన్నది వాస్తవమే.



# దీపిక తాజా కామెంట్స్

## కల్కి గురించేనని ..నెట్టింట వైరల్

ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన దీపిక.. తన తాజా పోస్ట్‌తో మరోసారి వైరల్‌గా మారారు. భారీ ప్రాజెక్ట్ 'కల్కి 2' నుంచి ఆమెను తొలగించడంపై రకరకాల కామెంట్స్ వినిపిస్తోన్న నేపథ్యంలో నటి తాజాగా ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టారు. బాలీవుడ్ అగ్ర కథానాయకుడు షారుక్ ఖాన్‌తో కలిసి ఆమె ఆరో సినిమా చేయడం గురించి ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా షారుక్ తనకు నేర్పిన పాఠం గురించి ప్రస్తావించారు. అయితే ఆమె పరోక్షంగా 'కల్కి 2' గురించే మాట్లాడారని సోషల్ మీడియాలో నెటిజన్లు చర్చించుకుంటున్నారు. 18 ఏళ్ల క్రితం 'ఓం శాంతి ఓం' సినిమా చేస్తున్నప్పుడు నాకు షారుక్ కొన్ని పాఠాలు నేర్పారు. సినిమాతో మనం ఏం నేర్చుకున్నాం.. అందులో ఎవరితో చేస్తున్నామనే విషయాలే.. సినిమా విజయం కంటే ప్రాధాన్యమైన అంశాలని చెప్పారు. నేను ఆ మాటలనే పూర్తిగా నమ్ముతాను. అప్పటినుంచి నేను తీసుకునే ప్రతి నిర్ణయం వెనక ఆ పాఠాన్నే అమలుచేస్తున్నానని తెలిపారు. ఇక తాను షారుక్‌తో ఆరో సినిమాలో నటిస్తున్నట్లు- చెప్పారు. ప్రస్తుతం దీపిక కామెంట్స్ వైరల్‌గా మారాయి. షారుక్, దీపికల కాంబో 'కింగ్' సినిమా తెరకెక్కుతోంది. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో ఇది రానుంది. ఇక 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్‌లో దీపిక నటించడం లేదంటూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టడం చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్ దీనిపై పరోక్షంగా పోస్ట్ పెట్టారు. జరిగిన దాన్ని ఎవరూ మార్చలేరు. కానీ, తర్వాత ఏం జరగాలో మీరు ఎంచుకోవచ్చని రాసుకొచ్చారు. ఈ వ్యవహారంపై దీపిక ఎలా స్పందిస్తారా అని అందరూ అనుకున్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463